# కరీంనగర్ వార్త

మంగళవారం 11, అక్టోబర్ 2022 | 16 పేజీలు




## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



16వ పేజీలో...

# అభివృద్ధి ముసుగులో అరాచకం



2 లో..

- విడిసిల అజామాయిషి ఇంకెన్నేళ్ళు
- మాట వినకుంటే సామాజిక బహిష్కరణ ?
- ఇసుక దందా, బెల్టుషాపులపై పెత్తనం వారిదే
- అవగాహన కల్పించాల్సిన అధికారులెక్కడ ?

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

మెట్‌పల్లి డివిజన్‌లోని పలుగ్రామాలలో విడిసి (గ్రామాభివృద్ధి కమిటి) ల పెత్తనం హద్దులు దాటుతుంది. గ్రామాల్లో అన్ని తామై చలాయిస్తుండడంతో ప్రజాల ద్వారా ఎన్నికైన ప్రజాప్రతినిధులు సైతం డమ్మిలుగా మారి పోతున్నారు. విడిసి నిర్ణయాలలను ఎవరైనా ఉల్లంఘించిన, గౌరవించకపోయిన సామాజిక బహిష్కరణ, భారీగా జరిమానా వంటి తదితర కఠిన శిక్షలను విధిస్తున్నారు. బహిష్కరణ గురైన వ్యక్తిని, వారి కుటుంబంతో ఎవరైనా మాట్లాడినా, సహాయ సహకారాలు అందించిన వారికి అలాంటి శిక్షలే అంటూ బెదిరింపు తీర్మానాలు చేస్తున్నారు. గ్రామాభివృద్ధికి ఆదాయం కోసం చట్టవ్యతిరేకమైన బెల్టుషాపుల నిర్వహణ కోసం అక్రమ ఇసుక రవాణా కోసం గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నారు. అనాధికార లైసెన్స్‌లను జారీ చేస్తూ భారీ మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నారు. గ్రామంలో వచ్చే ఆదాయ వనరులను విడిసి సభ్యులు తమ గుప్పిట్లో పెట్టుకుని ప్రజాప్రతినిధులను, అధికారులను డమ్మిలుగా మార్చేస్తున్నారు.

## దేశానికే దిక్సూచిగా తెలంగాణ అభివృద్ధి

- అనునిత్యం అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వం
- కోనసీమ, ఉభయ గోదావరి జిల్లాలకు ధీటుగా వరి సాగు
- ఆర్‌అండ్‌బి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి
- తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, ఆవిష్కరణలకు నిలయం: మంత్రి కొప్పుల
- 119.5 కోట్లతో ఆర్‌అండ్‌బి, 1.5 కోట్లతో 4 లైన్ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన
- రూ.1.8 కోట్లతో నిర్మించిన ఆర్‌అండ్‌బి అతిథి గృహం ప్రారంభం

2 లో..



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

దేశానికే దిక్సూచిగా తెలంగాణ ప్రాంత అభివృద్ధి నిలుస్తుందని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిలతో కలిసి పెద్దపల్లి పట్టణ కేంద్రంలో పర్యటించి 119.5 కోట్ల రూపాయలతో నిర్మించ తలపెట్టిన పెద్దపల్లి-కునారం రైల్వే ఓవర్ బ్రిడ్జ్ పనులకు, 1.52 కోట్ల రూపాయలతో కమాన్ నుంచి సుభాష్ బొమ్మ వరకు శంకుస్థాపనలు, 1.80 కోట్ల రూపాయలతో నిర్మించిన ఆర్అండ్‌బి అతిథి గృహాన్ని ప్రారంభించారు.

## గ్రూప్-1 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలి

జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

ఈ నెల 16న జరిగే గ్రూప్-1 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా అధికారులతో గ్రూప్-1 పరీక్షలపై వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలు జరిగే కేంద్రాలలో ఫర్నిచర్ సౌకర్యం, సిసి కెమెరాలు పనిచేస్తున్నాయా లేదా చెక్ చేసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే పరీక్ష రాసే అభ్యర్థులకు త్రాగునీరు,లైటింగ్ సౌకర్యం ఉండే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.



2వపేజీలో...

## నూతన భవనాలతో మారనున్న రూపు రేఖలు

- రూ.8.5కోట్ల వ్యయంతో వన్‌టౌన్, గెస్ట్‌హౌస్, అంతర్గాం పిఎస్ నిర్మాణం
- నేడు ప్రారంభించనున్న మంత్రులు మహమ్మద్ అలీ, కొప్పుల ఈశ్వర్
- పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్త వెల్లడి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్లు, అతిథి గృహాల నిర్మాణంతో ఈ ప్రాంతంలో పోలీస్ స్టేషన్ల రూపు రేఖలు మారిపోనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా కోలేటి దామోదర్ గుప్తాను రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నియమించారు.



16 లో..

# అభివృద్ధి ముసుగులో అరాచకం

మొదటి పేజీ తరువాయి

విడిసిల ముసుగుతో గ్రామాలలో గ్రామాభివృద్ధి కమిటి సభ్యుల చేష్టలకు బలవుతున్న వారు ఎందరో ఉన్నారు. చికెన్, కూల్ డ్రింక్స్, పెట్రోల్ వంటి నిత్యావసరాలను సైతం వేలం పాటలు నిర్వహించడంతో నిర్వహకులు తమ ఇష్టాను సారంగా అధిక ధరలకు విక్రయిస్తున్నారు.

**విడిసి సభ్యులుగా ఎవరుంటారు...?**

గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి ఆ గ్రామంలోని అన్ని కులాలకు చెందిన వ్యక్తులను కమిటిలో సభ్యులుగా చేరతారు. దీంతో సమాంతర పాలన కొనసాగుతుంది అనేది వారి ఉద్దేశ్యం. ఏ ఒక కులము ఎక్కువ, తక్కువ కాకుండా భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా చూసుకుంటారు.

**చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా అధికారుల తీరు..:** విడిసి అనేది చట్టబద్ధత లేని సంఘం, విడిసిల ఏర్పాటుకు ప్రభుత్వం ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు అనేది అక్షర సత్యం. విడిసిలపై, వారి పెత్తనంపై సంబంధితాధికారులు ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భవిష్యత్‌లో ప్రజలు నష్టపోకుండా ఉండడానికి గ్రామ గ్రామాన అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలి. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా ఆధికారుల తీరు ఉందని పలువురు భావిస్తున్నారు. ఎక్కడైనా ఘటనలు జరిగితే కొన్ని రోజులు తరబడి ఓపిక పట్టి అప్పటికి సమస్య పరిష్కారం కాకపోతే అధికారులు అప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. ఇలా కాకుండా సంఘటన జరగముందే, ప్రజలకు నష్టపోక ముందే గ్రామాలలో విడిసిలను రద్దు చేయించి, ప్రజలను అవగాహన కల్పించాలని పలువురు విద్యావంతులు కోరుతున్నారు.

# దేశానికే దిక్సూచిగా తెలంగాణ అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి

శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్‌లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్, డిసిపి రూపేష్, ఈఈఆర్‌అండ్‌బి నరసింహాచారి తదితరులున్నారు. మంత్రి పర్యటన సందర్భంగా స్థానిక నందన గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సభలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి ప్రాంతం అభివృద్ధికి అనునిత్యం తపన పడే వ్యక్తి పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అని, కునారం ఆర్‌అండ్‌బి మంజూరు కోసం దాదాపు 15 సార్లు ప్రతిపాదనలు పంపి పట్లుదలతో సాధించుకున్నారని మంత్రి తెలిపారు. కరోనా కారణంగా ఆర్థిక వ్యవస్థ దెబ్బ తినడంతో రాష్ట్ర వ్యాప్తంగా మంజూరైన ఆర్‌ఓబి ప్రతిపాదనల్లో 4 మాత్రమే మంజూరు చేసామని, ఎమ్మెల్యే నిరంతరం శ్రమ కారణంగా పెద్దపల్లికి చోటు లభించిందని మంత్రి పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న మూడు నియోజక వర్గ ప్రజలకు ఆర్‌ఓబి ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. సిఎం కెసిఆర్ చేపట్టిన రైతు సంక్షేమ పథకాలు, పూర్తి చేసిన సాగునీటి ప్రాజెక్ట్‌ల ఫలితంగా కోన సీమ, ఉభయ గోదావరి జిల్లాలకు ధీటుగా పెద్దపల్లి జిల్లాలో వరి సాగు పెరిగిందని, రోడ్డుకు ఇరువైపులా ఉన్న పచ్చని పొలాలు ఆహ్లాదం కల్గించాయని మంత్రి అన్నారు. 2014లో పెద్దపల్లి నియోజక వర్గ పరిధిలో 98 వేల ఎకరాల్లో వరి సాగుత జరిగితే ప్రస్తుతం 1.58 వేల ఎకరాల్లో వరి సాగు విస్తీర్ణం పెరిగిందని తెలిపారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో ఆర్‌అండ్‌బి శాఖ ద్వారా 1458 కోట్ల పనులు మంజూరు చేసుకున్నామని, రూ.680 కోట్ల ఖర్చు చేసే వివిధ అభివృద్ధి పనులను పూర్తి చేశామని, మిగిలిన పనులు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. జూలపల్లి, ఎలిగేడు, ఓదెల మండలా లనుంచి పెద్దపల్లి పట్టణానికి డబుల్ రోడ్డు, సుల్తానాబాద్ పట్టణంలో నూతన ఆర్‌అండ్‌బి అతిథి గృహం అంశాలను సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకొని వెళ్తామని, త్వరలో మంజూరు చేసేందుకు



తన వంతు కృష ఇచేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం పెద్దపల్లి నూతన జిల్లా ఏర్పాటు చేశామని, చిన్న రాష్ట్రాల సచివాలయ స్థాయిలో నూతన సమీకృత కలెక్టరేట్ భవనం, 100 పడకల మాతా శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసుకున్నామని మంత్రి తెలిపారు. 119 కోట్లతో మంజూరైన ఆర్‌ఓబి నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. కాళేశ్వరం ఎత్తి పోతల పథకం ద్వారా వరద కాలువ జీవధారగా మారిందని, లింక్ కాల్వ పనులు పూర్తి చేసి సాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ బోర్ల కుంట వెంకటేష్ నేత కాని, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, జడ్పి చైర్మన్ పుట్ట మధు, టిఎస్‌టిఎస్ చైర్మన్ రాకేష్, పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.

## గ్రూప్-I పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలి

మొదటి పేజీ తరువాయి



గ్రూప్-1 పరీక్షలు రాసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వరీక్షా కేంద్రాల వద్ద హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, శానిటేషన్, పరీక్షా రాసే గదులలో వెంటిలేషన్ ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పరీక్షా రాసే అభ్యర్థులకు ఇబ్బంది కలుగకుండా డెస్కలు,కుర్చీలు సరిగ్గా ఉన్నాయో లేదా చెక్ చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం జిల్లా అధికారులతో రైతు భీమా,రైతు బంధు,మన ఊరు-మన బడి,మున్సిపల్,ఈ ఆఫీస్,దళితబంధు అంశాలపై సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్లు బిఎస్ లత,అరుణశ్రీ,ఆర్డీవోలు మాధురి,వినోద్‌కుమార్,జిల్లా అధికారులు,కాలేజి ప్రిన్సిపల్స్,తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి : పీఓ

**ఏటూరు నాగారం, ప్రభాతవార్త:**

స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో గిరిజనుల నుంచి పలు వినతులను ప్రాజెక్టు అధికారి అంకిత్ స్వీకరించారు. ఈ సందర్భంగా పీఓ అంకిత్ మాట్లాడుతూ గిరిజనుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. గిరిజన దర్బార్‌లో ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని ఆకులవారి ఘన్‌పూర్‌కు చెందిన బద్దుల రాజ్ కుమార్ తన కూతురు ఐశ్వర్యకు వైద్య ఖర్చుల నిమిత్తం ట్రైబల్ రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందజేయాలని, మహభూబాబాద్ జిల్లా, కొత్తగూడ గ్రామానికి చెందిన రాయపూరి కొమరయ్య వైద్య ఖర్చుల నిమిత్తం ట్రైబల్ రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందజేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఆదివాసీ మహిళా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో చేల శమంతకమణి ఏటూర్‌నాగారం సామాజిక వైద్య శాలలో గిరిజనేతరులతో ఖాళీల భర్తీపై సమాచారం ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యమ్రంలో ఏపివో వసంతరావు, డీడీ పోచం , ఇఇ హేమలత, పీహెచ్‌వో రమణ, ఆర్‌సీఓ రాజ్యలక్ష్మీ, జీసీసీ డిఎం ప్రతాప్‌రెడ్డి, ప్రాజెక్టు అగ్రి కల్చర్ ఆఫీసర్ లక్ష్మీ ప్రసన్న, ఆర్ట్ కల్చర్ అధికారి భారతి, మేనేజర్ శ్రీనివాస్, సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.



## గ్రూప్-I పరీక్షా కేంద్రాల ఏర్పాట్లను సమీక్షించిన కలెక్టర్



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

గ్రూప్-1 పరీక్ష రాసే అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రూప్-1 పరీక్ష కేంద్రాల ఏర్పాట్లను డీసీపీ సీతారాం, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన గ్రూప్-1 పరీక్షలకు 15కేంద్రాల్లో 3,410మంది హాజరవుతున్నందున పరీక్షల నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు పరీక్షకేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా పూర్తి వివరాలను ఫ్లెక్సీ రూపొందించి బస్టాండ్, రైల్వేస్టేషన్, ఆర్ అండ్ బి గెస్టహౌస్, నెహ్రూ చౌక్, చౌరస్తాలలో ప్రదర్శింపచేయాలన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులకు ప్యాడ్స్ ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. గర్భిణీ మహిళలు, దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలలో ప్రధానంగా సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలను సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు నిర్వహణ ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలన్నారు. ప్రతీ కళాశాలలో పరీక్షలు రాసే అభ్యర్థులు సెల్‌ఫోన్లు, వాచీలు, ఇయర్‌రింగ్స్ ఇతర వస్తువులు బ్యాగులు భద్రపరిచేందుకు సిబ్బందిని ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం డీసీపీ సీతారాంతో కలిసి కలెక్టర్ కార్యాలయంలో ఉన్న స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించి భద్రత చర్యలపై అధికారులకు సలహాలు సూచనలు ఇచ్చారు. సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలని వెంటిలేటర్స్ మూసివేయాలని బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, జడ్పీ సీఈవో వసంత, డీఆర్‌డీఏ పీడీ రాంరెడ్డి, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు మధుమోహన్, కృష్ణవేణి, డీఈవో కె.రాము, డీపీవో రంగాచారి, కలెక్టర్ కార్యాలయం ఏవో ఎకె.మన్సూరి, అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెల 16 నుండి గ్రూప్ I పరీక్షలు

**మహబూబాబాద్, ప్రభాతవార్త:**



జిల్లాలో ఈ నెల 16 నుండి గ్రూప్ 1 పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. శశాంక సోవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. పరీక్షలకు సంబంధించిన సమాచారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోలు రూం ఏర్పాటుచేయడం జరిగిందని, ఉదయం 8:00 నుండి సాయంత్రం 7:00 వరకు అందుబాటులో ఉంటుందని పూర్తి సమాచారం కోసం సెల్ నెం. 79950 74803కి అభ్యర్థులు ఫోన్ చేసి గ్రూప్ 1 పరీక్షలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకోవచ్చని, ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గౌరవ వేతనాలు చెల్లించాలి

**భూపాలపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలోని పలు ఆలయాల్లో దూప, ధీప, నైవేద్య పనులను నిర్వహిసు _న్న అర్చకులకు గత ఆరు మాసాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీతబత్యాలను చెల్లించటం లేదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అర్చక సంఘం అధ్యక్షుడు కర్నే సాంబయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనంలో జిల్లా వ్యాప్తంగా నడుస్తున్న పలు ఆలయాల్లో 3648 మంది అర్చకులు 15 ఏళ్లుగా పని చేస్తున్నారని అన్నారు. 2018 నుండి రూ. 4 వేల గౌరవ వేతనం, రూ. 2 వేలు దూప దీప నైవేద్యాలకు అయ్యే ఖర్చును చెల్లించటం జరుగుతున్నదని అన్నారు. కాగా అట్టి ఆలయాల్లో గత ఆరు మాసాలుగా తమ స్వంత ఖర్చులతో దూప, దీప, నైవేద్య కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుందన్నారు. గత ఆరు మాసాలుగా వేతనం లేకున్నా, అదనపు ఖర్చును భరించాల్సి వస్తుందని అన్నారు.

పేదరికంలో మగ్గుతున్న అర్చకులకు పెండింగ్‌లో గల వేతానాలు, భత్యాలను విడుదల చేయాలని కర్నేసాంబయ్య కోరారు.

## కరెంట్ షాక్‌తో మృతి చెందిన యువకుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి

<u>జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :</u>



జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన సనుగుల తిరుపతి (17) అనే యువకుడు ఆదివారం విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందగా, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి సోమవారం కుటంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదానికి గల కారణాన్ని అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా విద్యుత్ ఘతంతో యువకుడు తిరుపతి మృతి చెందడం బాధాకరమని కుటుంబ సభ్యులను ఓదార్చారు. వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు జున్ను రాజేంధర్, మాజీ సర్పంచులు బి.గంగధర్, డి.గంగాధర్, ఉపసర్పంచ్ రజిత, ఎంపిటిసి మల్లారెడ్డి, మహేంధర్, సురేష్, శేఖర్‌లు ఉన్నారు.

## గంజాయి కేసులో ముగ్గురు అరెస్టు

<u>చొప్పదండి ప్రబాతవార్త:</u>



చొప్పదండి పట్టణంలోని నవోదయ సమీపంలో గల కెనాల్ వద్ద గంజాయి కేసులో ముగ్గురిని ఆరెస్టు చేసి రిమాండుకు పంపినట్లు సిఐ గోపతి రవీందర్ తెలిపారు. ఈ మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారివివరాలను వెల్లడించారు. పెద్దపల్లి జిల్లాలోని పాలకుర్తి మండలంలోని కుక్కలగూడురు గ్రామానికి చెందిన నలిమెల వినోద్ (27) పెగడపల్లి మండలంలోని వెంగళాయిపేట గ్రామానికి చెందిన రాచర్ల వంశీ (21), అదే గ్రామానికి చెందిన రాగళ్ల అనంద్ (19) వీరి వద్దనుండి 2240 గ్రాముల గంజాయిని స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరు ముగ్గురు చొప్పదండిలో అద్దెకు ఉంటూ గంజాయిని యువతకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. గతంలో నలిమెల వినోద్ గోదావరిఖని ప్రాంతంలో గంజాయి కేసులో నిందుతునిగా ఉంటూ ఒక కేసులో ఐదు సంవత్సరాల జైలు శిక్షను కూడా అనుభవించడాని తెలిపారు. పెగడపల్లి మండలంలోని వెంగళాయిపేటకు చెందిన రాచర్ల వంశీ తో రాగల్ల అనంద్ పరిచయమై వీరు ముగ్గురు చొప్పదండిలో కిరాయికి ఉంటూ తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే దురాశతో గంజాయి విక్రయిస్తున్నట్లు తెలిపారు. వీరు ఒరిస్సా రాష్ట్ర సరిహద్దులోని కుంట గ్రామంనుండి గంజాయిని వివిధ మార్గల ద్వారా తీసుకుని వచ్చి అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటలకు వారికి అందింన సమాచారం మేరకు నవోదయ సమీపంలో ఉన్న ఎస్సారెస్పీ కెనాల్‌కు చేరుకోగా అక్కడ ఈ ముగ్గురి వద్ద గంజాయి దొరికినట్లు తెలిపారు. వీరిపై మారక ద్రవ్యాల నిరోదక చట్టంక్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉపేంద్రచారి, పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

## మునుగోడులో ప్రచారం నిర్వహించిన మెట్‌పల్లి టిఆర్ఎస్ నాయకులు

<u>మెట్‌పల్లి - ప్రభాతవార్త :</u>



మునుగోడు నియోజకవర్గంలో మెట్‌పల్లి పట్టణానికి చెందిన పలువురు టిఆర్ఎస్ నాయకులు టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తరుపున సోమవారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ టిఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేయాలని కోరారు. ప్రచారం నిర్వహించిన వారిలో కౌన్సిలర్ మర్రి సహదేవ్, కో ఆప్షన్ సభ్యుడు మార్గం గంగాధర్, నాయకులు ఆకుల ప్రవీన్, పిప్పెర రాజేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాజారాంపల్లి సర్పంచ్‌కు జాతీయ స్థాయి అవార్డు

<u>పెగడపల్లి - ప్రభాతవార్త :</u>



జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని రాజారాంపల్లి సర్పంచ్ సాయిని సత్తవ్వ బహుజన సాహితి సమితి అధ్వర్యంలో జాతీయ స్థాయిలో ప్రతి ఏటా అందజేస్తున్న జాతీయ స్థాయి ఉత్తమ సర్పంచ్‌గా ఎంపికయ్యారు. వచ్చే నెల 13 న ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయిలో కాన్ఫరెన్స్‌లో సర్పంచ్ ఆవార్డును అందుకోనున్నారు. ఈ మేరకు సత్తవ్వకు జాతీయ స్థాయిలో ఉత్తమ సర్పంచ్‌గా ఎంపికైన నియామక పత్రంను, కాన్ఫరెన్స్‌కు ఆహ్వాన పత్రంను హైదరబాద్‌లో బహుజన సాహిత్య ఆకాడమీ జాతీయ కార్యాలయంలో బహుజన సాహిత్య ఆకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధకృష్ణ ఆదివారం అందజేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకపోవడం కోసం బహుజన సాహిత్య ఆకాడమీ అధ్వర్యంలో ప్రతియేటా ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, స్వచ్చంద సేవ సంస్థలకు ఈ ఆవార్డులను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఆరెల్లి లక్ష్మీరాజం, టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు సాయిని రవి ఉన్నారు. ఉత్తమ సర్పంచ్ ఆవార్డుకు ఎన్నికైన సాయిని సత్తవ్వను పలువురు ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంధ సేవా సంస్థల ప్రతినిధులు అభినందించారు.

## గంజాయి తాగుతూ పట్టుబడ్డ ఇద్దరు యువకులు

**అర్ధకిలో గంజాయి స్వాధీనం**
**అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్య కఠిన చర్యలే : సీఐ సతీష్**

<u>రామగిరి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త</u>



రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామా పరిధిలో గంజాయి తాగుతూ ఇద్దరు యువకులు రామగిరి పోలీసులకు పట్టుబడ్డారు. అదే విధంగా వారివద్ద నుంచి అర్ధకిలో గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని మంథని సీఐ గడిగొప్పుల సతీష్ తెలిపారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కటికే రవి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంథని సీఐ గడిగొప్పుల సతీస్ మాట్లాడుతూ రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామా పరిధిలో అనుమాన స్థితిలో లొక్కకేసారం, కల్వచర్ల గ్రామాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు కనింపిచగా వారిని పరిక్షించగా గంజాయి తాగుతున్నారని గుర్తించడం జరిగిందన్నారు. అదే విధంగా వీరిని అందుపులోకి తీసుకొని తనిఖీలు నిర్వహించగా వారివద్ద అర్ధకిలో గంజాయి దొరికిందన్నారు. అనతరం రామగిరి పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై కటికే రవిప్రసాద్ పూర్తిస్థాయిలో విచారించగా కూలీ పని చేస్తే వచ్చే డబ్బులు సరిపోక తక్కువ ధరకు తక్కుత సమయంలో డబ్బులు సంపాధించాలనే ఆలోచనతో వారం రోజులు క్రితం పెద్దపల్లిలో ఓ వ్యక్తి వద్ద కొనుగోలు చేసామని పట్టుబడిన ఇద్దరు యువకులు ఒప్పుకోవడం జరిగిందని తెలిపారు. అనతరం వీరిద్దరిని రామగిరి తాహసీల్దార్ చల్లా రాంమోహన్ ముందు బైండోవర్ చేయడం జరిగిందన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ప్రతి ఒక్కరు చట్టంకులోబడి నడుచుకోవలన్నారు. ఎవరైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా చట్ట వ్యతీరేక పనులకు పాల్పాడితే పీడియాక్ట్ అములు చేస్తామని సీఐ సతీష్ హెచ్చారించారు.

# నేరాలు-దారుణాలు

## ఢీకొన్న కారు, ద్విచక్ర వాహనం

**- యువకునికి గాయాలు**

<u>ముత్తారం, ప్రభాతవార్త.</u>



ముత్తారం మండలంలోని ముత్తారం - ఓడేడు ప్రధాన రహదారిపై సోమవారం కారు, ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ద్విచక్ర వాహనంపై వస్తున్న మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన బిక్కినేని సంతోష్ గాయపడ్డాడు. రామగిరి మండలంలోని నవాబ్‌పేటకు చెందిన నరెడ్ల కుమార్ తన కారులో ఓడేడు పంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర్ల పల్లెకు వస్తుండగా, ఓడేడు సమీపంలోని పెట్రల్ బంక్‌లో పెట్రోల్ పోసుకున్న సంతోష్ తన ద్విచక్ర వాహనంతో రోడ్డుపైకి వస్తుండగా కారు ఢీకొంది. దీంతో సంతోష్‌కు కాలు విరిగింది. వెంటనే ముత్తారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించిన అనంతరం కరీంనగర్‌కు మెరుగైన చికిత్స కోసం తరలించారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

<u>ముత్తారం, ప్రభాతవార్త.</u>



అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో చోటు చేసు కుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన తాటికొండ రాయమల్లు (70) అనే రైతు సోమవారం ఉదయం తన పత్తి చేనులో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రాయమల్లు గత కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తుండేవాడు. తమకు ఉన్న ఎకరం భూమితోపాటు మరో 4 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. ఈ క్రమంలో 5లక్షల రూపాయల వరకు అప్పుల పాలయ్యాడు. ఈ ఏడాది అధిక వర్షాల కారణంగా పంట దెబ్బ తినగా అప్పుల పాలయ్యాడు. దీంతో మనస్థాపానికి గురైన రాయమల్లు గ్రామ సమీపంలోని పత్తి చేనులో టేకు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు మృతుని భార్య తాటికొండ సారక్క ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఎస్ఐ బేతి రాములు తెలిపారు.

## మృతురాలు కుటుంబానికి 50 కిలోల బియ్యం వితరణ

<u>ఎలిగేడు,ప్రభాతవార్త :</u>



జూలపల్లి మండల కేంద్రానికి చెందిన అమరగుండ దురమ్మ మృతి చెందడంతో నిరుపేద కుటుంబం కావడంతో సంవత్సరికం చేయడం ఇబ్బంది పడుతున్నారని సహచరుల ద్వారా సమాచారం తెలుసుకున్న జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ మృతురాలి కొడుకు అమరగుండ ఐలయ్యకు 50 కిలోల బియ్యాన్ని అందించాడు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో జెడ్పిటిసి బత్తుల లక్ష్మణ్ తన ఉదారతను చాటుకుంటున్నాడు. ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దండ వెంకటేశం, ఉపసర్పంచ్ల పురం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు కొప్పుల మహేష్, వార్డు సభ్యుడు పెద్ది భరత్, బొప్పనపల్లి రవి, కొమ్ము రాజన్న, రవి, దారలేని శ్రీనివాస్, చుక్క రఫీలు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తోట నారాయణ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని నిర్వహించే అభివృద్ధి పనులను అధికారులు అలసత్వం చేయావద్దని అన్నారు. గ్రామలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అందరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ దారిశెట్టి లావణ్య రాజేష్, వైస్ ఎంపీపీ చీటీ స్వరూప, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, ఎంపీడీవో నీరజ, అధికారులు, సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## వీలిన గ్రామలలో కుల సంఘల తీర్మాణాలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల మున్సిపల్ వీలిన గ్రామలలో కుల సంఘలు తీర్మాణాలు పెద్దూరులో మొదలయ్యాయి. సోమవారం పెద్దూరులో అంబేద్కర్ సంఘం అధ్వర్యంలో గ్రామన్ని తిరిగి గ్రామ పంచాయితిగా మార్చలంటు ఏకగ్రీవంగా సభ్యులు తీర్మానించారు. సిరిసిల్ల మున్సిపాలిటిలో వీలినమైనప్పటి నుండి పారిశుద్ద్యంలో ఎలాంటి అభివృద్ధి చెందడం లేదని అన్నారు. సమస్యలు కొత్తగా ఏర్పాడుతున్నాయని అన్నారు. పాత సమస్యలు పరిష్కరం లేదు కాని కొత్త సమస్యలు తయరు అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దూరు మాజి సర్పంచ్ రాకం రమేష్, రెడ్డి మల్ల దేవయ్య, అశోక్, నర్సయ్య, పర్శురాంలు, జీవన్, నరేందర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణానికి చెందిన చింతకింది హరిప్రసాద్, చింతకింది ఆనంద్‌లు స్టిల్ట్, మూడు అంతస్థుల నిర్మాణానికి పర్మీషన్ పొంది ఉన్నారని, నిబంధనలకు విరుద్ధంగా అట్టి భవనాన్ని నిర్మిస్తున్నారని, అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్ మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ మాట్లాడుతూ అట్టి ఇంటికి నెంబర్ 3011/డబ్ల్యూ12/2020/0124, ఇంటి నెంబర్ 5-2-121నెంబర్‌ద్వారా ఫర్మీషన్ పొందారని, నిబంధనలకు విరుద్ధంగా భవనం నిర్మిస్తున్నారని స్టిల్ట్ భాగాన్ని, అదనపు రెండు ఫ్లోర్లను తొలగించి సీజ్ చేశారన్నారు. చింతకింది హరిప్రసాద్, ఆనంద్‌లు అనే వ్యక్తులు తిరిగి అక్రమ నిర్మాణాన్ని ప్రారంభిస్తూ ప్లాన్‌కు విరుద్ధంగా రెండు డూప్లెక్స్‌లను నిర్మిస్తూ చివరి దశలో ఉన్నాయన్నారు. అక్రమంగా నిర్మించిన స్టిల్ట్ భాగాన్ని, సెట్‌బ్యాక్ లేకుండా చేసిన నిర్మాణాన్ని, డూప్లెక్స్ నిర్మాణాని, రెండు ఫ్లోర్లను తొలగించి చర్యలు తీసుకోవాలని వినతి చేసినట్లు తెలిపారు.

## బాలికలను చదివించాలి

కథలాపూర్, ప్రభాతవార్త



అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ప్రతిజ్ఞ దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అర్జున్ మాట్లాడుతూ బాలిక విద్య పట్ల తల్లిదండ్రులు వివక్ష చూపకూడదని, 18సంవత్సరాలు నిండిన తర్వాతే అమ్మాయిలకు పెళ్లిలు చేయాలని సూచించారు. సూపర్‌వైజర్ రాధిక మాట్లాడుతూ ఆడపిల్లలకు ఏదైనా సమస్య వచ్చినపుడు సంకోచించకుండా 1098నెంబర్‌కు కాల్ చేసి చెప్పాలన్నారు. అనంతరం విద్యార్థులు 1098ఆకృతిలో కూర్చున్న తీరు అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలలో సూపర్‌వైజర్ అరుణకుమార్, ఉపాధ్యాయులు వెంకటేశం, రవికుమార్, ధరందీప్, రాజగోపాల్, వెంకటస్వామి, అశోక్, ఏడుకొండలు, భాను తదితరులు పాల్గొన్నారు.




## శ్రీవేంకటేశ్వరస్వామి, శ్రీసాయిబాబా ఆలయాల హుండీలు లెక్కింపు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని అతి పురాతన మైన ఆలయం శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం దేవాదాయ శాఖ పరిశీలకులు ఆర్. రవికిషణ్ ఆధ్వర్యంలో హుండీలు విప్పి లెక్కించారు. ఈ హుండీ లెక్కింపు ద్వారా ఆలయానికి రూ. 65వేల 143 ఆదాయం ఆలయానికి సమకూరినట్లు ఆలయ ఈఓ విక్రమ్ తెలిపారు. ఈ కార ్యక్రమంలో ఆలయ అర్చకులు నరసింహాచారి, జూనియర్ అసిస్టెంట్ పి. నర్సయ్య, భక్తులు ఎతిరాజం నర్సయ్య, రమేష్‌గుప్తా, శ్రీరాం, గొడికె రాములు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీసాయిబాబా ఆలయంలో...**

పట్టణంలోని శ్రీసాయిబాబా ఆలయంలో దేవాదాయ శాఖ పరిశీలకులు ఆర్. రవికిషన్ ఆధ్వర్యంలో హుండీలను సోమవారం లెక్కించారు. ఈ లెక్కింపులో ఆలయానికి రూ. 1లక్ష 85వేల 40ల ఆదాయం ఆలయానికి సమకూరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ ్యక్షుడు చిద్రాల భూమయ్య, ఉపాధ్యక్షులు చిలేవేరి విద్యాసాగర్‌రావు, కార్యదర్శి వొద్దినేని పురుషోత్తమరావు, సహాయ కార్యదర్శి కోటగిరి నాగభూషణం, కోశాధికారి గజ్జెల్లి లక్ష్మయ్య, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, లింగం, రాంనారాయణ, ఇంద్రాబాయి, కాశీనాథం, ఆనంద , మోహన్, ఆలయ సిబ్బంది అర్చకులు, సేవా భక్తులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్స్‌వాడితే చర్యలు తప్పవు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



నిషేదిత ప్లాస్టిక్ కవర్స్ వాడితే చర్యలు తప్పవని మున్సిపల్ సానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్ అన్నారు. పట్టణంలోని పలు కిరాణ దుకాణాలు, మాంసం విక్రయ దుకాణాలు, ఇతర షాపుల్లో మున్సిపల్ అధికారులు ఆకస్మిక తనిఖీ చేపట్టి ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకొని జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ అంజయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వీఆర్‌ఏలపై ప్రభుత్వం మొండి వైఖరిని చూపించడం దారుణం

**- మండల వీఆర్‌ఏ జేఏసి చైర్మన్ భైరుమల్ల తిరుపతి**

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



వీఆర్‌ఏలపై ప్రభుత్వం మొండి వైఖరిని చూపించడం దారుణమని మండల వీఆర్ఏ జేఏసి చైర్మన్ భైరుమల్ల తిరుపతి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 23 వేల మంది వీఆర్‌ఏలు గత 78 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికి ప్రభుత్వం పట్టించుకోకుండా ఉండడం సబబు కాదని, కనీసం మానవతా ధృక్పదంతోనైనా మాగురించి ఆలోచించి మా సమస్యలు పరిష్కారం అయ్యేలా ఒక మంచి నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. వీఆర్‌ఏలు ఏమి గొంతెమ్మ కోరికలు కోరడం లేదని, గతంలో స్వయాన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడుతున్నామన్నారు. వీఆర్‌ఏలలో చాలా మంది బడుగు బలహీన వర్గాలకు చెందిన వారున్నారని, వారు ఆర్థికంగా ఎంతో వెనుకబడిన వారని స్వయానా ముఖ్యమంత్రిగారే అసెంబ్లీలో ప్రకటిస్తూ వారికి పేస్కేల్ జీవో, అర్హత కలిగిన వీఆర్‌ఏలకు పదోన్నతులు, 55 సంవత్సరాలు నిండిన వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగాలు, మరణించిన వీఆర్‌ఏల వారసులకు కారుణ్య నియామకాలను కల్పిస్తామని చెప్పి మాట మార్చడం ప్రభుత్వానికి తగదని ఇప్పటికైనా పెద్దమనసుతో స్పందించి వీఆర్‌ఏల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో జేఏసి కోచైర్మన్ పంజాల జనార్ధన్, ప్రధాన కార్యదర్శులు భైరు మల్ల సంపత్, ముద్ర బోయిన రవికుమార్, కోశాధి కారులు దర్గుల మధుకర్, కోడం పోచమ్మ, సమన్వయకర్తలు భోగం విష్ణువర్ధన్, చదువు విక్రమ్‌రెడ్డి, కనుమల్ల మల్లయ్య, ధార కౌసల్య, ఎమ్‌డి సర్వర్, మాదాసు రమ, గూడెపు కవిత, నేరెళ్ళ అనూష, పర్లపల్లి కనుకయ్య, గుత్తికొండ లింగయ్య, మైలగాని సారయ్య, గుత్తికొండ సంపత్, మీనుగు సదానందం, చింత కొమురయ్య, కర్నె రమేష్, చర్లపల్లి కవిత, పెనుకుల రాయమల్లుపాల్గొన్నారు.

## యుపి మాజీ సిఎంకు నివాళులర్పించిన మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



యుపి మాజీ ముఖ్యమంత్రి ములయం సింగ్ యాదవ్ మృతి పట్ల మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలోని ఆయన నివాసం ఆవరణలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భ ంగా కొమొరెడ్డి రాములు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి ములయం సింగ్ యాదవ్ మంచి రాజనీతిఘ్యుడని తాను ముఖ్యమంత్రిగా కొనసాగిన హాయంలో ప్రజలు శ్రేయస్సు కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారాని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుప్రీం కోర్టు న్యాయవాది , యువనాయకుడు కొమొరెడ్డి కరంచంద్, యాదవ సంఘం సభ్యులు గోపనవేని మహేష్, తిరుపతి, సీనియర్ న్యాయవాది సురభి ఆశోక్, నాయకులు ఎర్రోల్ల హన్మండ్లు యాదవ్, రైతు నాయకుడు కట్కం గంగారెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు

వెల్గటూర్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని స్తంభంపల్లి గ్రామానికి సంబంధించిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలను నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. ఈ మేరకు సోమవారం డైరెక్టర్ల కోసం స్తంభంపల్లి, బీరుసాని గ్రామాలకు సంబందించిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు 9 మంది నామినేషన్లు వేశారు. కాగా ఈ ఎన్నికకు తొమ్మిది మంది డైరెక్టర్లు అవసరం ఉండగా నామినేషన్ల పర్వం ముగిసే వరకు 9 నామినేషన్లపై అభ్యంతరాలను స్వీకరించి, బుధవారం ఇందులో నుంచి ఒకరిని అధ్యక్షుడిగా, మరొకరిని ఉపాధ్యాక్షుడిగా, ఇంకొకరిని ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు ఎన్నికల అధికారి శివ నాగేంద్ర రెడ్డి తెలిపారు.

## పశువులకు లంపిస్కిన్ నివారణ టీకాలు వేయించాలి

వెల్గటూర్,ప్రభాతవార్త :



రైతులు తమ పశువులకు లంపిస్కిన్ నివారణ టీకాలుఏ తప్పక వేయించాలని చర్లపల్లి సర్పంచ్ పడిదాం బుచ్చమ్మ అన్నారు.సోమవారం గ్రామంలో మండల పశువైద్యాదికారి శ్రీప్రియ పశువులకు లంపిస్కిన్ నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాడి రైతుల పశువైద్యా సిబ్బంది ఇచ్చే సూచనలను పాటించి పశువులకు ఎలాంటి వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.పాల ఉత్పత్తి పెంచుకోవాలని అన్నానరు.లంపిస్కిన్ వ్యాది రాకుండా ముందు జాగ్రత్తగా పశువులకు నివారణ టీకాలు వేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి రియాజ్,ఉపసర్పంచ్ అలుగం తిరుపతి,తెరాస నాయకులు పడిదాం మొగిలి,పశువైద్యా సిబ్బంది,పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ శ్రీమతిజితేంధర్

బీర్పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన చుక్క వెంకటవ్వకు 21 వేలు,పూడూరి జమునకు 15 వేల విలువగల సిఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి సహాయ సహకారంతో ఆయన సూచనల మేరకు తుంగూర్ గ్రామ సర్పంచ్ శ్రీమతిజితేంధర్ చేతుల మీదుగా లబ్దిదారులకు సోమవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షుడు గుడిసె జితేందర్,ఉపసర్పంచ్ పూడూరి రమేష్,ఎంపిటిసి ఆడెపు మల్లేశ్వరి,తిరుపతి పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమ్మెకు బతికెపల్లి సర్పంచ్ సంఘీభావం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



వీఆర్ఏల సమస్యల సాధనకోసం జగిత్యాలలో చేస్తున్న సమ్మెకు బతికెపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి సంఘీభావం తెలిపారు.జగిత్యాల ఆర్డీఓ కార్యాలయం ముందు గత 78 రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని సోమవారం సర్పంచ్ శోభారాణి సందర్శించి ప్రభుత్వం వెంటనే స్పందించి వీఆర్ఏల డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. తిరుపతి, నాగరాజు, దీపిక, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల మండలి జగిత్యాల జిల్లా కన్వీనర్గా ప్రభాకర్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జాతీయ మానవహక్కుల మండలి జగిత్యాల జిల్లా కన్వీనర్గా జగిత్యాల పట్టణం వాణినగర్కు చెందిన కొక్కుల ప్రభాకర్ను నియామకం చేస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు అయిల్నేని శ్రీనివాస్ రావు తెలిపారు.అలాగే జిల్లా కోశాదికారిగా కోరుట్ల మండలం కల్లూర్ గ్రామానికి చెందిన ఏస్ సంతోష్లను నియమిస్తూ జాతీయ మానవ హక్కుల మండలి జాతీయ చైర్మన్ పి.సంపత్ కుమార్చే నియామక ఉత్తర్వులు జారీ అమలులోకి వస్తాయని రాష్ట్ర అధ్యక్షులు అయిల్నేని శ్రీనివాస్రావు తెలియజేశారు.వీరి నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.


## జాతీయ మానవ హక్కుల మండలి జగిత్యాల జిల్లా కన్వీనర్గా ప్రభాకర్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జాతీయ మానవహక్కుల మండలి జగిత్యాల జిల్లా కన్వీనర్గా జగిత్యాల పట్టణం వాణినగర్కు చెందిన కొక్కుల ప్రభాకర్ను నియామకం చేస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు అయిల్నేని శ్రీనివాస్ రావు తెలిపారు.అలాగే జిల్లా కోశాదికారిగా కోరుట్ల మండలం కల్లూర్ గ్రామానికి చెందిన ఏస్ సంతోష్లను నియమిస్తూ జాతీయ మానవ హక్కుల మండలి జాతీయ చైర్మన్ పి.సంపత్ కుమార్చే నియామక ఉత్తర్వులు జారీ అమలులోకి వస్తాయని రాష్ట్ర అధ్యక్షులు అయిల్నేని శ్రీనివాస్రావు తెలియజేశారు.వీరి నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.


# జగిత్యాల వార్త

## గొల్లపల్లి మండలంలోని మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల పంపిణీ

గొల్లపల్లి,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో అన్ని గ్రామాలకు సంబంధించి 28 నీటి కుంటలకు 1.26 లక్షల చేపపిల్లలను జిల్లా మత్స్యశాఖ అధికారులు,మండలంలో ఉన్న ముదిరాజ్ మత్స్యకారులు,మండల ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా సోమవారం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా గొల్లపల్లి మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కోమల జలేంధర్ హర్షం వ్యక్తం చేశారు.అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రికి,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్కి తెలంగాణ ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మండల ఎఎంసి వైస్ చైర్మన్ బోయపోతు గంగాధర్,ఆయా గ్రామాల ముదిరాజ్ మత్స్యకారులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో ఏకాగ్రత శక్తి అబాకస్తో పెరుగుతుంది

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

ఏఏఏ అబాకస్ న్యూ బ్యాచ్ క్యాలిక్యులేటర్ కంటే వేగంగా లెక్కలు చేయుట విద్యార్థులలో ఏకాగ్రత,జ్ఞాపకశక్తి,లిజనింగ్ స్కిల్ గ్రస్పింగ్ స్కిల్ క్రియేటివిటీ స్కిల్ అభ్యసన నైపుణ్యాలు భవిష్యత్తులో విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దే కార్యక్రమం.అబాకస్ ప్రోగ్రాం అడ్లగట్ట గంగాధర్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ వరల్డ్ బెస్ట్ అబాకస్ టీచర్చే ఆన్లైన్లో డైరెక్ట్ క్లాసెస్ గేమ్ వే అప్రోచ్ ద్వారా న్యూ బ్యాచెస్ ఈ నెల 13 నుండి ప్రారంభమవుతుంది.కావున ఇట్టి సమాచారాన్ని మీ బందుమిత్రులలో,స్నేహితులలో మీ కుటుంబాలలో 7 నుండి 14 సంవత్సరాల లోపు విద్యార్థులకు సెకండ్ క్లాస్ టు టెన్త్ క్లాస్ విద్యార్థులు అర్హులు.ఇంగ్లీష్ మీడియం టీచింగ్ చెప్పబడును.వివరాలకు 9440444956 సంప్రదించగలరు.

## పలు కుటుంబాలను పరామర్శించిన బిజెపి నేత శైలేంధర్ రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని పలు కుటుంబాలను బిజెపి జగిత్యాల నియోజకవర్గం నాయకులు డా.ఎడమల శైలేంధర్ రెడ్డి సోమవారం పరామర్శించారు.జగిత్యాల టవర్ సర్కిల్ ప్రాంతానికి చెందిన గట్టు సంతోష్,ముంజాల శ్రీకాంత్ గౌడ్ మృతి చెందగా శైలేంధర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అలాగే డెంగ్యూ వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి,రైతు నాయకుడు పన్నాల తిరుపతి రెడ్డిలను శైలేంధర్ రెడ్డి పరామర్శించి ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# నిరుపేద విద్యార్థుల కల్పతరువు ఆదర్శ పాఠశాల

**- కార్పోరేట్కు దీటుగా రాణిస్తున్న విద్యార్థులు**

**- అంకిత భావంతో పనిచేస్తున్న సిబ్బంది**

చొప్పదండి ప్రభాతవార్త:

నిరుపేద విద్యార్థులు విద్యారంగంలో ప్రతిభను కనబర్చిందుకు మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాల నిదర్శనంగా నిలుస్తూ విద్యార్థుల పాలిట కల్పతరువుగా విరజిల్లుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో నిరుపేద విద్యార్థులు మాత్రమే చదువుతూ ఉంటారు. ఆర్థికంగా ఉన్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు వారిని కార్పోరేట్ విద్యా సంస్థల్లో చేర్పించే విషయం మనకుతెలిసిందే. ఈ నేపథ్యంలో రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలలో చదువుతున్న ఎందరో విద్యార్థులు విద్యారంగంలో క్రీడా రంగంలో పలు ప్రతిభ పాఠవ పోటీలలో అత్యుత్తమ ప్రతిభను కనబర్చి విద్యా కీర్తి కిరిటాన్ని ఎగురవేస్తున్నారు. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో రాష్టస్థాయిలో అత్యున్నత ఫలితాలను సాదిస్తూ గ్రామీణ విద్యార్థులు కార్పోరేటుకు దీటుగా ఇంగ్లీష్ మాద్యమంలో రాణిస్తున్నారు. ఎన్.ఎమ్.ఎమ్.ఎస్.



స్కాలర్షిప్కు 10 మంది విద్యార్థులకు పైగా ఎంపిక అయ్యారు. 2020 విద్యా సంవత్సరంలో ఐఐఐటిలో నలుగురు విద్యార్థులు ఎంపిక అయ్యారు. ఐఐఐటిలో 20మందికి పైగా విద్యార్థులు ఎంపికై వారి ప్రతిభను చాటారు. ఈ విద్యా సంవత్సరంలో ఆరుగురువిద్యార్థులు ఐఐఐటికి అర్హత సాధించారు. ఇంటర్మీడియట్ ఫలితాలలో సైతం రాష్టస్థాయి ఫలితాలను సంపాదిస్తున్నారు. ఇంటర్ ప్రథమ సంవత్స రంలో ఎంపిసి లో జె. శృతి, శ్రీనిథ్యలు 464 మార్కులు సాధించగా బైపిసిలో శ్రవంతి 434, మార్కులను సాదించారు. సిఇసి విభాగంలో సాయిశివ 480 మార్కులు సాదించగా ద్వీతియ సంవత్సరం బైపిసిలో ప్రవళిక 964 మార్కులను సాధించారు. వజ్రోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన కబడ్డి పోటీలలో ద్వితీయ స్థానం సంపాదించి కలెక్టర్ చేతులమీదుగా బహుమతులను అందుకున్నారు. 2020 విద్యాసంవత్సరంలో పాఠశాల ప్రిన్సిపాల్ కోల రమేష్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కాగా, 2021 విద్యా సంవత్సరంలో ఎన్. కిరణ్కుమార్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నిక య్యారు. పాఠశాల సిబ్బంది అంకిత బావంతో పనిచేస్తూ విద్యార్థులకు నైపుణ్యాలను నేర్పిస్తున్నారు.

**- అందరి కృషితో ఫలితాలు**



అదర్శ పాఠశాలలో పనిచేసే అందరి ఉపాధ్యాయుల సహకారంతో ప్రతియేటా జిల్లా రాష్టస్థాయి ఫలితాలను సాధిస్తున్నామని ప్రిన్సిపాల్ కోల రమేష్ తెలిపారు. విద్యార్థుల్లో అంతర్గతంగా దాగిఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు తమ సిబ్బంది అహర్నిషలు కృషి చేస్తున్నారని తెలిపారు. అందరి సహాకారంతోనే కార్పోరేటుకు దీటుగా ఫలితాలను సాధిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రుల సహాకారం కూడా మరువలేమని అన్నారు.

మెటుపల్లి వార్త

# ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు పోలీస్ రిక్రూట్మెంట్‌లో న్యాయం చేయాలి

**ఓసి సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు చేపట్టిన వేలాది ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ప్రిలిమ్స్ అర్హత పరీక్షలో ఓసియేతరులకు కట్‌ఆఫ్ మార్కులు తగ్గించిన ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అభ్యర్థులను విస్మరించి వివక్ష చూపడం సరికాదని తక్షణమే ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు కట్‌ఆఫ్ మార్కులు తగ్గించి న్యాయం చేయాలని ఓసి సామాజిక సంఘా సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు డిమాండ్ చేశారు. ఓసి సమాజిక సంఘాల సమాఖ్య ఐకాస నాయకులతో సోమవారం నిర్వహించిన సమావేశంలో పోలాడి రామారావు మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు నిర్వహిస్తున్న పోలీస్ ఉద్యోగాల నియామకాల్లోని 554 ఎస్సై, 15,664 సివిల్ కానిస్టేబుల్, 614 ఎక్సయిజ్ కానిస్టే బుల్,64 ట్రాన్స్ పోర్ట్ పోస్టుల భర్తీకి నిర్వహించే ప్రిలి మినరీ అర్హత పరీక్షలో రిజ ర్వేషన్ల గల ఓసియేతరులైన ఎస్సీ, ఎస్టీలకు 20 శాతం, బీసిలకు 25 శాతం,జనరల్ అభ్యర్థులకు 30 శాతం కట్‌ఆఫ్ మార్కులుగా నిర్ణయించిన ప్రభుత్వం



ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ గల ఓసి సామాజిక వర్గాల పేదలకు ప్రిలిమినరీ అర్హత పరీక్షల్లో కట్‌ఆఫ్ మార్కులు తగ్గించకుండా నోటిఫికేషన్ జారీ చేయడంతో దాదాపు 30 వేల మంది ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు మెయిన్ పరీక్ష రాసే అర్హత కోల్పోయి నష్టపోతారని రామారావు ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో 40 మార్కులు వచ్చిన ఎస్సీ,ఎస్టీలు,50 మార్కులు వచ్చిన బీసిలు,60 మార్కులు వచ్చిన జనరల్ అభ్యర్థులు మెయిన్ పరీక్షకు అర్హులు కాగా,ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు కటాఫ్ మార్కులలో ఎలాంటి మినహాయింపు ఇవ్వకపోవడం వల్ల,వీరు కూడా జనరల్ అభ్యర్థుల మాదిరిగా ప్రిలిమ్స్‌లో కనీసం 60 మార్కులు సాధిస్తేనే పరీక్షకు అర్హత సాధించే అవకాశం ఏర్పడింది.దీంతో ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతున్నందున తక్షణం పోలీస్ ఉద్యోగాల ప్రిలిమ్స్ పరీక్షలో రిజర్వేషన్ సౌకర్యం గల ఇతరన సామాజిక వర్గాల వారికి కట్‌ఆఫ్ మార్కులు తగ్గించిన విధంగా ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు కూడా కట్‌ఆఫ్ మార్కులు తగ్గించి న్యాయం చేయాలని రామారావు కోరారు.

## బండిని విమర్శించే స్థాయి ఎమ్మెల్యేకు లేదు

*రామడుగు ప్రభాతవార్త:*



బిజేపి రాష్ట్ర అద్యక్షులు కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌ను విమర్శించే స్థాయి చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు లేదని మాజీ మంత్రి సుద్దాల దేవయ్య బిజేపి జిల్లా అద్యఓఉలు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వైశ్యభవన్ చొప్పదండి అసెంబ్లి కన్వీనర్ పెరుకశ్రావణ్ అద్యక్షతన నియోజక వర్గ పదాదికారులు మండల అద్యక్ష ప్రధాన కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అథితులుగా హాజరైన మాజి మంత్రి సుద్దాల దేవయ్య జిల్లా అద్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ అదికార పార్టీ ఎమ్మెల్యే అయి ఉండి నియోజక వర్గంలో అభివృద్ధి పనులు చేయడం చేతగాని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ బిజేపి రాష్ట్ర అద్యక్షులు గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని వారు ఎద్దేవా చేశారు. ఉమ్మడి ఆంద్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంతోమంది ముఖ్యమంత్రులు సెక్రటేరియట్ నుంచి పరిపాలనా సజావుగా సాగించారని ఐతే కెసిఆర్ మాత్రం సచివాలయంలోకి రాకుండా తన ఫామ్ హౌజ్ నుండి పాలన సాగించడం దొరతనానికి అహంకారానికి నిదర్శనమని అన్నారు. నవంబర్ 9న చొప్పదండి నియోజకవర్గంలో ప్రారంభం కానున్న ప్రజాగోస-బిజేపి భరోసా కార్యక్రమాన్నివిజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ మండల అద్యక్షులు ఒంటె ల కరుణాకర్ రెడ్డి, ప్రభారి హరినాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బత్తుల లక్ష్మీనారాయణ, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్‌రావు, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యం, జిల్లా కోశాధికారి వైద రామానుజం, జిల్లా కార్యవర్గ సభ్యులు పొన్నం శ్రీనివాస్‌గౌడ్, ఉప్పు రాంకిషన్, జన్నారం విద్యాసాగర్, మండల ప్రధాన కార్యదర్శి పోచంపల్లి నరేష్, రమేష్, పురంశెట్టి చంద్రమౌళి, మదనమోహన్, శివ, శ్రీకాంత్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

*ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :*



ఇబ్రహీం పట్నం మండలం లోని బర్ధిపూర్ గ్రామానికి చెందిన కస్తూరి సాయన్న ఇటీవల ప్రమాదశావత్తు మృతి చెందగా భార్య అయిన స్వప్నకు మెట్‌పల్లి పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ప్రభుత్వం అందించే రైతు భీమా రూ.500000లక్షల చెక్కును సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం రైతు పక్ష పాతి అని తెలిపారు. రైతులకు అండగా రైతు భీమా వంటి సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టి రైతులకు అండగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి గిర్దివర్-2కి ఘన సన్మానం

*మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :*



నూతన బదిలిపై వచి ్చన మెట్‌పల్లి గిర్దివర్-2 కట్టా రమేష్‌ను సోమ వారం మండలం లోని జగ్గాసాగర్ గ్రామంలో మాజీ ఎంపిటిసి పుల్ల జగన్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాకూరి వెంకటేష్, కొమ్ము రవీంధర్, పూసల శ్రీనివాస్, దశగౌడ్, రాజేష్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## నిర్వహణ లేక అధ్వాన్నంగా లగ్జరీ మరుగుదొడ్లు

**- నిర్వహణ పేరిట ప్రతినెలా వేల రూపాయలు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయి...?**

*సిరిసిల్ల, ప్రభాతవార్త :*



సిరిసిల్ల పట్టణంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణ ప్రగతిలో భాగంగా వివిధ ప్రాంతాల్లో ప్రజా మరుగుదొడ్లు నిర్మించారు. మంత్రి కేటిఆర్ సిరిసిల్ల ప్రజలకు లగ్జరీ వాష్ రూములు అందుబాటులోకి తెచ్చారు. లు కేఫ్ అనే హైదరాబాద్‌కు చెందిన కంపెనీ లగ్జరీ వాష్ రూమ్‌లను నిర్మించింది. నాలుగు చోట్ల స్థలం గుర్తించి రెండేళ్ల క్రితం పనులు పూర్తి చేశారు. బతుకమ్మ ఘాట్ వద్ద ఒకటి, కొత్తచెరువు వద్ద ఒకటి, ప్రాంతీయ వైద్యశాల వద్ద ఒకటి, కొత్త బస్టాండ్ వద్ద ఒకటి లగ్జరీ వాష్ రూమ్‌ల పేరిట పది లక్షలకు ఒక్కటి నిర్మాణ వ్యయంతో నిర్మించారు. మంత్రి కేటిఆర్ చేతుల మీదుగా రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించారు. పేరుకే గొప్ప ప్రజాధనం వృధా చేస్తూ వాటి నిర్వహణను నిర్లక్ష్యంగా చేస్తున్నారు. మహిళ స్లమ్ సమైక్యలకు అప్పగించారు. ప్రారంభించిన కొద్ది రోజులే సక్రమంగా నిర్వహించారు. స్పందన స్లమ్ సమైక్య, స్వర్ణిమ స్లమ్ సమైక్య, టౌన్ లెవెల్ ఫెడరేషన్ సమైక్యలకు అప్పగించారు. ప్రతినెలా వీరికి వీటి నిర్వహణ కోసం 12,500 రూపాయలు ఇస్తున్నారు. నాలుగింటిని కలుపుకొని ప్రతినెలా 50 వేలు ఎవరి జేబులోకి వెళ్తున్నాయి... వీటి నిర్వహణ గాలికి వదిలేశారు. వీటి నిర్వహణ, మరమ్మతులు అక్కడ ఉండే వ్యక్తికి జీతం వాటి పరిశుభ్రంగా ఉంచడానికి, పైపులు లీకేజీలు అన్ని వేరే చేసుకోవాలి. వాటి మరమ్మతులు చేయలేక శిథిలావస్తలకు చేరు కుంటున్నాయి. మరి వాటి నిర్వహణ అధ్వాన్నంగా మారడంతో ప్రజల సొమ్ము ఎవరి జేబులోకి వెళ్తుందో...? అని ప్రజలు విమర్శిస్తున్నారు. వాటిని అధికారులు, పాలకులు నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారు. వాటిని శుభ్రంగా ఉంచాల్సిన స్లమ్ సమాఖ్య వాళ్ళు డబ్బులను జేబుల్లో వేసుకొని వాటిని గాలికి వదిలేస్తున్నారు. ప్రజాధనాన్ని ఎవరికి వస్తున్నట్లు ప్రజలు అడుగుతున్నారు. ఇప్పటికైనా వీటి నిర్వహణ సక్రమంగా నిర్వహించే వారికి నిర్వహణ బాధ్యతలు ఇస్తే బాగుంటుంది అని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు షుగర్ కర్మాగారాన్ని నిర్వీర్యం చేస్తున్నారు

**-మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు**

*మెట్‌పల్లి - ప్రభాతవార్త :*



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు షుగర్ కర్మాగారాన్ని నిర్వీర్యం చేస్తున్నారాని మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు తెలిపారు. సోమవారం పట్టణంలోని మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు ఆయన నివాసంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నిజాం షుగర్ ఫ్యాక్టరీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి అవకాశాలు ఉన్న ఫ్యాక్టరీని కన్నెత్తి చూడని నాయకులు ఉన్నంత వరకు ఫ్యాక్టరీని పునరుద్ధరణ పనులు చేయడం సాధ్యం కాదని సూచించారు. గతంలో కొమొరెడ్డి జ్యోతిదేవి షుగర్ ఫ్యాక్టరీ విషయంలో చాలా ఉపయోగకరమైన పనులు చేస్తూ పరిసర ప్రాంత వాసులకు ఉపాధి కల్పించారు. తదనంతరం రైతులను భాగస్వాములను చేస్తూ కొనసాగిస్తున్నట్లుగా ప్రభుత్వం ప్రకటించిన అనంతరం ఫ్యాక్టరీ దశల వారీగా మూతపడుతూ వస్తుందని ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవతో ఫ్యాక్టరీని తిరిగి పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొమొరెడ్డి కరం, ఖుతుబోద్దిన్, రైసోద్దిన్, ప్రణయ్‌తేజ, వంశీ, అర్జున్, ప్రవీణ్, ఆశోక్, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తహసీల్దార్ మెమోరండం అందజేత

*మల్లాపూర్ - ప్రభాతవార్త :*



ఎన్నికల సమయంలో సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ భారతీయ కిసాన్ సంగ్ ఆధ్వర్యంలో మల్లాపూర్ తహసీల్దార్‌కు సోమవారం మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన హామీలైన 9అంశాలను అమలు చేయాలని అలాగే లక్ష రూపాయల ఋణమాఫీ చేయాలని తెలిపారు. అలాగే కొనుగోలు కేంద్రాలలో సమస్యలను నివారించాలని కొనుగోలు అయిన వెంటనే రైతుకు రసీదు ఇచ్చి 48గం.టలలో రైతు ఖాతాలో డబ్బులు వేయాలని ధరణిలో రైతుల సమస్యలు లేకుండా చూడాలని రాష్ట్ర వ్యాప్తంగా భూ సమగ్ర సర్వేలు చేయించాలని సబ్ సర్వేలు చేయించాలన్నారు. పంటలు అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులు ఎకరానికి రూ.25వేల నష్టపరిహారాన్ని అందజేయాలని, పంటల భీమా పథకాన్ని అమలు చేయాలని, మూసి ఉన్న షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంగ్ సభ్యులు, తదితరులున్నారు.

## ఐఎంఎ రాష్ట్ర ఉపాధ్యక్షుడికి సన్మానం

*మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :*

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన పట్టణానికి చెందిన పిల్లల వైద్య నిపుణులు డా.జంగిటి గంగాసాగర్‌ను సోమవారం పట్టణానికి చెందిన పలువురు యువకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి పట్టణాధ్యక్షుడు బిట్లుగు కార్తీక్, బంటుపేట యువసేన, నాయకులు కారం కిషోర్, కంబ సురేష్, బోలుమల్ల సుమన్‌లు పాల్గొన్నారు.

## పారమిత విద్యార్థులకు కళా గౌరవ అవార్డులు

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాత వార్త:



ఇటీవల కళాభారతి చైల్డ్ ఆర్ట్ అండ్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ పూనే వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి హ్యాండ్ రైటింగ్, పెయింటింగ్ కాంపిటీషన్‌లో స్థానిక పారమిత ఫౌండేషన్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులకు కళా గౌరవ అవార్డులు పొంది గోల్డ్ మెడల్ సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీకర్ ఒక ప్రకటనలో తెలిపారు. కాగా పెయింటింగ్ పోటీలలో 8వ తరగతికి చెందిన విద్యార్థిని గాజుల మనస్విని కళా గౌరవ అవార్డు, గోల్డ్ మెడల్ సాధించింది. అదే విధంగా చేతి రాత పోటీలలో 7వ తరగతి విద్యార్థిని ఎం. విజ్ఞత, 10వ తరగతి విద్యార్థి పి. యశ్వంత్ రెడ్డి కళా గౌరవ అవార్డులు పొంది గోల్డ్ మెడల్ సాధించారు. ఈ నేపథ్యంలో పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ. ప్రసాద రావు, డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, వియుఎం ప్రసాద్, వినోద్ రావు, కళా గౌరవ్ అవార్డు, గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్లు కె. శ్రీనివాస్, ఎస్. వెంకట శ్రీనివాస రావు, ఉపాధ్యాయుడు జి. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతు నాగలి విగ్రహా నిర్మాణానికి విరాళం

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో మున్నూరు కాపు ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రైతు ఎడ్ల విగ్రహానికి బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల సుభాష్ రూ. 5016 విరాళంగా రైతులకు అంద జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దనవేణి శంకర్, నగునూరి నర్సా గౌడ్, పొన్నగంటి కైలాసం, నగునూరి రామగౌడ్, పాల్గొన్నారు.

## అధైర్య పడొద్దు, స్వదేశానికి రప్పిస్తాం

వీర్నపల్లి, ప్రభాతవార్త:



గల్ఫ్‌లో మోసపోయిన యువకులను క్షేమంగా ఇంటికి తీసుకువచ్చే భాధ్యత భాజపాపై ఉందని భాజపా జిల్లా ప్రధానకార్యదర్శి రెడ్డబోయిన గోపి అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో గుగులోతు అరవింద్ కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు. అప్పులు, కుటుంబ పరిస్తితిని అడిగి తెలుసుకున్నారు. తల్లి యాదమ్మతో ఎంపీ బండి సంజయ్ మాట్లాడినట్లు తెలిపారు. యువకుల్ని రప్పించేందుకు విదేశాంగ మంత్రికి లేఖను రాశాడని తెలిపారు. కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పిట్ల నాగరాజు, ఎస్టీ మెర్చా జిల్లా కార్యదర్శి రమేష్, మండల ప్రధానకార్యదర్శి లకావత్ తిరుపతినాయక్, నాయకులు నరేష్, పీర్యా, వినోద్, తిరుపతి, ప్రవీణ్, గోవర్ధన్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

## జనహితతో సత్వర పరిష్కారం

వీర్నపల్లి, ప్రభాతవార్త:



జనహితతో సత్వర పరిష్కారం లభిస్తుందని ఎమ్మా ర్వో తఫ జుల్ హుస్సేన్ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యా లయంలో జనహిత కార్య క్రమాన్ని నిర్వహించారు. రెవెన్యూకు సంబంధించిన రెండు దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. మండల ప్రజలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైసర్ కళావతి, ఎఈ వెంకన్న, ఏపీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి : సర్పంచ్ పద్మ

రామగిరి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



కల్వచర్ల గ్రామంలోని ప్రతి ఒక్కరు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని గ్రామా సర్పంచ్ గంట పద్మ అన్నారు. సోమవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామా పరిధిలోని గూకుల్ నగర్‌లోని ప్రజల సౌకర్యార్థం బేగంపేట్ ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా వైద్య సిబ్బందితో కలిసి పలు వీధుల్లోని పలువురి ఇండ్లను సందర్శించారు. ప్రజలు అరోగ్యంగా ఉండటంకు తీసుకోవాల్సి న పలు జాగ్రత్తలు సూచించారు. అదే విధంగా ఇంటి అవరణలో నీటి నిల్వలు లేకుండా, చెత్తను ఎప్పటికప్పుడు వ్యక్తి గతంగా శుభ్రపర్చుకోవాలని, ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. దోమలు ఇంట్లోకి రాకుండా దోమతెరలు వాడాలని జ్వరంతో ఒళ్ళు నొప్పులు, విరోచనాలు వస్తే వేంటనే సంబంధిత వైద్యులను సంప్రదించాలని వివరించారు. అనతరం ఉచిత మెడికల్ క్యాంపుకు వచ్చిన పలువురికి వైద్య పరిక్షలను నిర్వహించి అవసరం ఉన్న వారికి మెడిసిన్ అందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ క్యాంపు సూపర్‌వైజర్ కళావతి, హెల్త్ అసిస్టెంట్ పురుషోత్తం, ఎర్ఎంలు, ఆశా వర్కర్లు, తిరుమల, తార, విజయ, స్వప్న, రాజలక్ష్మి, తదితరులున్నారు.

## బిఎంఎస్‌లో చేరిన మహిళ కార్మికురాలు

### ఏబికేఎంఎస్ జాతీయ కార్యవర్గ సభ్యురాలుగా నియమకం

రామగిరి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘం (బిఎంఎస్) కార్మికుల హక్కుల కొరకు వివిధ రూపాల్లో చేస్తున్న వివిధ పోరాటలకు ఆకర్షితులైన జనరల్ మజ్దూర్ కార్మికురాలు ఎడవెల్లి రాణి యూనియన్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య ఆధ్వర్యంలో చేరారు. వివరాల్లోకి వేళ్ళితే సోమవారం రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా ఉపాధ్యక్షులు ఆరుకాల ప్రసాద్ ఆధ్వర్యలో నిర్వహించిన చేరికల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గోన్న బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య సమక్షంలో జనరల్ మజ్దూర్ కార్మికురాలుగా పని చేస్తున్న ఎడవెల్లి రాణి బిఎంఎస్‌లో చేరగా యూనియన్ కండువా కప్పి ఆయన స్వాగతించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘం సింగరేణి కార్మికుల హక్కుల సాధన కొరకు వివిధ రూపాల్లో చేస్తున్న వివిధ పోరాటలతో పలు కార్మిక హక్కులను కాపాడటం జరుగుతుందన్నారు. అందుకే బిఎంఎస్‌లో చేరడం జరిగిందన్నారు. అనతరం అధ్యక్షులు యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కొరకు నిరంతరంగా కేంద్ర బొగ్గు గనుల ఇంచార్జీ కొత్త కాపు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పోరాటం చేయ్యడం జరుగుతుందని అందులో భాగంగా చేస్తున్న వివిధ పోరాటాలను చూసి ఆకర్షితులై చేరడం ఆనందనీయమని అన్నారు. కేంద్ర బొగ్గు గనుల ఇంచార్జీ కాపు లక్ష్మారెడ్డి ఆదేశాలతో ఎడవెల్లి రాణిని (ఏబికేఎంఎస్) అఖిల భారతీయ కాథాన్ మజ్దూర్ సంఘ్ జాతీయ కార్యవర్గ సభ్యులురాలుగా నియమించడం జరిగిందన్నారు. బిఎంఎస్ నాయకులు మామిడి స్వామి, తదితరులున్నారు.

## సీజనల్ వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలి

**- ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**- సాధారణ ప్రసవాలు జరిగేల చర్యలు తీసుకోవాలి**

**జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకోండ అరుణ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సీజనల్ వ్యాధులు విజృంభిసున్న తరుణంలో జిల్లా ఆసుపత్రిలో వైద్యులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటి చైర్మన్ న్యాలకొండ అరుణ వైద్యులకు సూచించారు. జిల్లా అసుపత్రిలో అసుపత్రి అభివృద్ధి కమిటి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ సోమవారం అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిలో డెంగ్యూ, మలేరియా, టైపాయిడ్, వ్యాధుల చికిత్సకు వైద్యులు, మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అసుపత్రి సూపరిండెంట్‌కు సూచించారు. వైద్యం పల్లె ప్రజలకు చేరడంతో పాటు జ్వర సర్వే ఇంటింటికి వెళ్లి మందులు ఇవ్వడం వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. కరోనా లక్షణాలు, సీజనల్ వ్యాధుల లక్షణాలు ఒకే విధంగా ఉన్నందున నిర్లక్ష్యం చేయకుండా పరిక్షలు నిర్వహించి తగు చికిత్స అం దించాలని అన్నారు. గర్భిణిల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. చిన్న పిల్లలకు జర్వలు వ్యాపిస్తున్నందున డాక్టర్‌లు అందుబాటులో ఉండి మేరుగైన వైద్యం అందించాలని అన్నారు. జిల్లా ఆసుపత్రికి అభివృద్ధికి మంత్రి కేటిఆర్ ఎంతో సహాయ సహ కారలు అందిస్తున్నారని తెలిపారు. ఆసుపత్రిలో అవసరమైన విభాగలలో వైద్యులను



తీసువచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ శ్రీను, డాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతులను కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి / మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

పట్టణానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్త కోట అనిల్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అనిల్ కుటుంబాన్ని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సోమవారం పరామర్శించారు. అలాగే మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో డబ్బా రాజురెడ్డి కోడలు డబ్బా లావణ్య ఇటీవల మృతి చెందగా రాజురెడ్డిని ఎమ్మెల్యే పరామర్శించారు. అలాగే మండలంలోని వెల్లుల్ల గ్రామంలో మరిపెల్లి రాజనర్సయ్యగౌడ్ ఇటీవల మృతి చెందగా రాజనర్సయ్యగౌడ్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయా మృతుల కుటుంబాలను



## బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమీషనర్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



సుల్తానాబాద్ మున్సిపల్ కమీషనర్‌గా సోమవారం మక్తల్ నుండి వచ్చిన కొండ్ర నరసింహ బాధ్యతలు స్వీకరించారు. గతంలో సుల్తానాబాద్ మున్సిపల్ లో విధులు నిర్వ హించిన కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి పెద్దపల్లి మున్సిపల్‌కు బదిలీ కాగా ఆయన స్థానంలో మక్తల్ నుండి సుల్తానా బాద్ కు బదిలీ అయిన కొండ్ర నరసింహ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత మర్యాద పూర్వకంగా కమీషనర్‌ను కలిసి పుష్కగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# అంతర్జాతీయ ఫోటోగ్రఫీలో ఎనిమిది అవార్డులు సాధించిన వీరేశం







- అభినందించిన జిల్లా కలెక్టర్ సంగీత - సత్యనారాయణ

**ఓదెల, ప్రభాత వార్త:** అంతర్జాతీయ ఫోటోగ్రఫీలో పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన ఇరుకుల్ల వీరేశం పోత్కపల్లిలో మాస్టర్ ఫోటో స్టూడియో నిర్వాహకుడు 8 అవార్డులను సాధించారు. ఎన్‌ప్రింట్ ఇంటర్నేషనల్ సర్క్యూట్ (ప్రింట్ అండ్ డిజిటల్ ) 2022 భారతదేశం తరపున ఆన్‌లైన్‌లో నిర్వహించిన అంతర్జాతీయ ఫోటోగ్రఫీ కాంపిటిషన్‌లో 27 దేశాలు పాల్గొన్నాయి. ప్రింట్ కలర్ విభాగంలో కాంపిటీషన్‌లో ఇరుకుల్ల వీరేశం 8 అవార్డులను సాధించడం పట్ల సోమవారం జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ, ఆడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ అభినందించారు. ఇరుకుల్ల వీరేశం అంతర్జాతీయ స్థాయిలో రాణించడం పట్ల జిల్లా అసోసియేషన్ నాయకులు రెడ్డి భాస్కర్, పోగుల విజయ్ కుమార్, వనపర్తి శ్రీనివాస్‌తో పాటు మండలంలోని తన స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

# పోడు భూములపై శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జి.రవి





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పోడు భూములపై పంచాయితీ రాజ్ సెక్రటరీలు, ఫారెస్ట్ అధికారులకు పోడు భూములపై శిక్షణ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సోమవారం స్థానిక ధర్మపురి రోడ్డులో గల ఎస్వీఎల్ఆర్ గార్డెన్స్ లో పోడు భూములపై పంచాయితీ సెక్రటరీలకు, ఫారెస్ట్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోడు భూముల గురించి ఫీల్డ్‌లో వెళ్లి ఎంక్వయిరీ చేసే విధంగా ఉండాలని, అది ఆఫీస్‌లో కూర్చొని చేసే పని కాదని కలెక్టర్ వివరించారు. పోడు భూముల గురించి ఫీల్డ్ సర్వేకు వెళ్లే ఒక రోజు ముందుగానే మెజారిటీ మెంబర్స్ కో-ఆర్డినేట్ చేసుకోవాలని సూచించారు. ఎంక్వయిరీ చేయడానికి వెళ్లినప్పుడు యాప్‌లో మాత్రమే కాకుండా ఫీల్డ్‌లో ఎవరు ఎవరు వెళ్లారు అనేది ఒక ఫోటో తీసుకొని డాక్యుమెంట్ చేసి పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రక్రియ మొత్తం 15 రోజుల్లోగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత, ఆర్డీవోలు మాధురి, వినోద్‌కుమార్, జిల్లా అటవీ శాఖ అధికారి వెంకటేశ్వర్‌రావు, జిల్లా పంచాయితీ అధికారి నరేష్, వివిధ శాఖవల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పశుగ్రాస విత్తనాలు పంపిణీ సిద్ధం

**జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :** జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామ పశువైద్య ఉపకేంద్రంలో పశువైద్య ఉన్నత అధికారుల ఆధ్వర్యంలో పశుగ్రాస విత్తనాలు పంపిణీకి సిద్దంగా ఉన్నట్లు వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ తెలిపారు. పాడి పశువుల పెంపకంలో పశుగ్రాసానికై ప్రోటీన్స్‌గల పచ్చి మేత తప్పనిసరి అని రైతులు గమనించాలని, కావున క్యాష్ 24 హైబ్రీడ్ జొన్నరకం సబ్సిడీపై ఐదు కిలోల బ్యాగుకు 438 రూపాయలుండగా 328 సబ్సిడీ పోగా 110 రూపాయాలకు ఐదు కిలోల బ్యాగు పొందవచ్చని మొక్కజొన్న రకం 5 కిలోల బ్యాగుకు 300 ఉండగా 225 రూపాయలు సబ్సిడీ పోగా 75 రూపాయలకు పొందవచ్చని పేర్కొన్నారు. కావున లక్ష్మీపూర్ సబ్ సెంటర్ పరిదిలోని దర్మారం జాబితాపూర్ రఘురాములకోట ఆసక్తి కల రైతులు సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు పొందవచ్చని తెలిపారు.




# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

- జగిత్యాలలో టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో (జర్నలిస్టుల డిమాండ్స్‌డే)

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎన్నం కిషన్ రెడ్డి, ధ్యావర సంజీవరాజు, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఎన్.జయపాల్, జిల్ల కార్యదర్శి వెంకట రమణలు అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం జగిత్యాలలో జర్నలిస్టుల డిమాండ్స్‌డే కార్యక్రమాన్ని కలెక్టరేట్ ముందు జర్నలిస్ట్ సమస్యలపై శాంతియుత ప్రదర్శన నిర్వహించారు. ఇందులో భాగంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ గుగులోతు రవికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు కిషన్‌రెడ్డి, సంజీవరాజు, జైపాల్, వెంకటరమణలు మాట్లాడుతూ రాష్ట్రంలో గత 35 ఏండ్లుగా అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనైనా తమకు ఇండ్లు, ఇళ్లస్థలాలు వస్తాయని ఆశించిన జర్నలిస్టులకు ఎనిమిదేళ్లుగా నిరాశే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర ఆమోఘమని, రాష్ట్ర సాధనలో కీలకంగా వ్యవహరించమని తెలిపారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి వార్తలు కవర్ చేశారని అటువంటి జర్నలిస్టల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. అలాగే కరోనా కాలంలో ఎత్తేసిన రైల్వే రాయితీ పాసులను పునరుద్ధరించాలని, రాయితీని వంద శాతానికి పెంచాలని కోరారు. ఈ సౌకర్యాన్ని కూడా జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. జాతీయ కౌన్సిల్ మెంబర్ సోమ జీవన్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అలిశెట్టి మదన్‌మోహన్, జిల్లా ఉపాధ్యాక్షులు కట్కూరి మల్లేషం, మాకు రాజలింగం, గుర్రం చంద్రశేఖర్, కోశాదికారి మేన్నెని శ్రీనివాసరావు, యం.రవీంధర్‌రావు, కిషోర్, అధిక్, కాంతారావు, ఆముద లింగారెడ్డి, నరేష్, బాబు, ఆర్.శ్రీనివాస్, ఎస్ శ్రీనివాస్, యం, లక్ష్మణ్, కడలి మోహన్, సీపతి శ్రీనివాస్, శ్రీనివాస్, కర్ణాకర్‌రావు, ప్రవీణ్‌కుమార్, లవంగా గణేష్, పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ఫొటో గ్రఫీలో ప్రతిభ కనబరిచిన వీరేశమును అభినందించిన కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అంతర్జాతీయ ఫొటో గ్రఫీలో ప్రతిభ కనబరిచిన వీరేశంను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అభినందించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ .విలక్ష్మినారాయణతో కలిసి అంతర్జాతీయ ఫొటో గ్రఫీలో పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం జిలకుంటకు చెందిన ఇరుకుల్ల వీరేశం పోత్కలపలి లమాస్టర్ ఫొటో స్టూడియెూ నిర్వహకుడు 8 అవార్డులతను సాధించినందుకు కలెక్టర్ అభినందించారు. ఎన్ ప్రింట్ ఇంటర్నేషనల్ సర్క్యూట్ 2022 భారత దేశం తరుపున ఆన్‌లైన్‌లో నిర్వహించిన అంతర్జాతీయ ఫొటో గ్రఫీ పోటీలలో 27 దేశాలు పాల్గొనగా, ప్రింట్ కలర్ విభాగంలో ఇరుకుల వీరేశం 8 అవార్డులను సాధించడం పట్ల అభినందించారు. ఈ సందర్భంగా ఇరుకుల్ల వీరేశం అంతర్జాతీయ స్థాయిలో రాణించడం పట్ల జిల్లా అసోసియేషన్ నాయకులు రెడ్డి భాస్కర్, పోగుల విజయ్ కుమార్, వనపర్తి శ్రీనివాస్‌లు హర్షం వ్యక్తం చేశారు.

# ఆగని తెలంగాణ ప్రభుత్వ ఆదాయానికి గండి

- చూసి చుడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు.?

**రామగిరి, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంకు నిరంతరంగా వచ్చే లక్షల్లో ఆదాయంను ఆగకుండా అక్రమ ఇసుకాసురులు నిత్యం గండి కొడుతూనే ఉన్నారు. దీనిని చూసి చూడనట్టు సంబంధిత అధికారులు వ్యవహరిస్తున్నారని పేద ప్రజలనుంచి విమర్శలు గుప్పుమంటున్నాయి. రామగిరి మండలంలోని వివిధ గ్రామాలకు నిరంతరంగా ట్రాక్టర్ల కొద్ది అక్రమంగా ఇసుకను తరలిస్తున్న అక్రమార్కులు వాటిని సంబంధిత అధికారులు పట్టుకోకుండా ఉండేందుకు ట్రాక్టర్ల వేంట ఎస్కాడ్‌గా బైక్‌పై ఇద్దరు వ్యక్తులు వ్యవహరిస్తున్నారు. దానికి నిదర్శనమే సోమవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో రెండు అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్లు వెళ్తుంటే వాటి వేంట ఎస్కాడ్‌గా ఇద్దరు దళారులు వెల్లడమే. అయితే రెండు అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్లు వెళ్తుంటే దీనిపై అధికారికి సమాచారం అందినప్పటికీ అడ్డుకోకపోవడం జరిగింది. అయితే నిరంతరంగా ఈ అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న సంబంధిత సిబ్బంది చూసి చుడనట్టు వ్యవహరిస్తున్నారా.? అనే అనుమానాలు పలువురి ప్రజల నుంచి వ్యక్తమౌతున్నాయి. దీనిపై జిల్లా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# పీడీ రాజమల్లయ్యకు రాష్ట్రస్థాయి బంగారు బతుకమ్మ అవార్డు

**వెల్గటూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీడీగా విధులు నిర్వర్తిస్తున్న బూట్ల రాజమల్లయ్య రాష్ట్రస్థాయి బంగారు బతుకమ్మ అవార్డు అందుకున్నారు. విష్ణం చారిటేబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ నెల 8న వరంగల్‌లోని పోతన విజ్ఞాన పీఠంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బంగారు బతుకమ్మ అవార్డు 2022 సంవత్సరానికి గాను సాహిత్య, వైద్యా, విద్యా, క్రీడా, కళ, సేవరంగాల్లో తెలుగు రాష్ట్రంలో విశేష కృషి చేస్తున్న పలువురికి ప్రధానం చేశారు. ఇందులో భాగంగా హైస్కూల్‌లో ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న రాజమల్లయ్యను బంగారు బతుకమ్మ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ అవార్డుతో పాటు సామ్రాట్ బిరుదుతో వరంగల్ కార్పోరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, సినీనటులు కుమారి గీత్ షా, హీరో రాజ్‌కాంత్, చారిటేబుల్ ట్రస్టు చైర్మన్ అనుమండ్ల నాగరాజు చేతుల మీదుగా అందుకున్నారు. క్రీడా రంగంలో విద్యార్థులను తీర్చిదిద్దడంతో పాటుగా తాను కూడా పలు క్రీడాంశాల్లో రాణిస్తూ ఇటీవల హైదరాబాద్ హాఫ్ మారథాన్, ఆలిండియా సివిల్ సర్వీసెస్ క్రీడలు 2022 లాన్ టెన్నిస్‌లో జాతీయ స్థాయికి ఎంపికైనందుకు ఈ అవార్డు, బిరుదును ప్రదానం చేసినట్లు పీడీ బూట్ల రాజమల్లయ్య తెలిపారు. ఈ అవార్డు రావడం పట్ల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, మండల విద్యాదికారి బత్తుల భూమయ్య, హెచ్ఎం పద్మాలత, పలువురు ఉపాధ్యాయులు పీడీ రాజమల్లయ్యను అభినందించారు.



# బీడీ కార్మికులకు నాణ్యమైన ఆకు ఇవ్వాలి...

**- తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మోర అజయ్ డిమాండ్**

**- మేనేజర్లకు వినతి పత్రాలు అందజేత**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో తంగళపల్లి మండల కేంద్రంలోని లంగర్, దేశాయ్, ఠాగూర్ సవదేకర్, కంపెనీలలో నాణ్యమైన ఆకు, పిఎఫ్ కార్డులు వెంటనే ఇవ్వాలని నిరసన వ్యక్తం చేసి మేనేజర్లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మోర అజయ్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కొన్ని బీడీ కంపెనీలలో గత నెల రోజులుగా కార్మికులకు నాణ్యమైన ఆకు వేయకపోవడం మూలంగా 1000 బీడీకి ఆకు వేస్తే 300 బీడీ కూడా కావడం లేదని తరుగు బాగా పోతుండడంతో కార్మికులు తమ సొంత డబ్బులతో ఆకు కొని బీడీలు చేసి ఇవ్వవలసిన పరిస్థితి ఏర్పడిందని పనిచేసిన పైసలు ఆకు కొనడానికి పోతే వారు చేసిన పనికి ఫలితం లేకుండా పోతుందని అదేవిధంగా కొత్తగా పిఎఫ్‌లు వచ్చిన వారికి గుర్తింపు కార్డులు అందజేయకపోవడంతో కార్మికుల పిల్లల స్కాలర్‌షిప్స్ అప్లయ్ చేయలేకపోతున్నారని అదేవిధంగా కొన్ని కంపెనీలలో ఆరు నెలలుగా చేసిన పనికి వేతనాలు కూడా ఇవ్వడం లేదని ఫలితంగా బీడీ కార్మికులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని తెలిపారు. 15 రోజుల్లో సమస్యలు పరిష్కరించాలని లేనియెడల సమ్మెకు పిలుపునివ్వడం జరుగుతుందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోడం రమణ, గౌరవ అధ్యక్షులు ముశం రమేష్, జిల్లా అధ్యక్షులు గోవిందుల లక్ష్మణ్, సూరం పద్మ, గట్ల స్వప్న, సామల కవిత, మానస, గుండు రమేష్, బత్తుల రమేష్, జిందం కమలాకర్, గడ్డం ఐలయ్య,పోచమల్లు పాల్గొన్నారు.



# బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రజాదివస్

*సిరిసిల్ల క్రైమ్, ప్రభాతవార్త :*

బాధితులకు సత్వర న్యాయం చేయడానికే ప్రజాదివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం రోజున జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాదివస్ కార్యక్రమంలో 9 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఫిర్యాదులు పెండింగ్‌లో పడకుండా ఫిర్యాదిదారులతో నేరుగా మాట్లాడి చట్టప్రకారం సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. సివిల్ సమస్యలను కోర్టులో పరిష్కరించుకోవాలని సూచించామన్నారు. భూమిని నమోదు చేయమని లేదా పౌర వివాదాలకు పాల్పడాలని మరియు పరిష్కారాలు చేయమని పౌరులను ఎవరైనా బెదిరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి సంఘటనలకు సంబంధించి ప్రజలు కార్యాలయానికి నేరుగా వచ్చి ఫిర్యాదు చేయవచ్చన్నారు. సివిల్ తగాదాల్లో ఏ అధికారి కూడా తలదూర్చకూడదని ఏ అధికారైనా సివిల్ తగాదాల్లో ఇబ్బందికి గురిచేస్తే నేరుగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.



# అక్రమ చర్చి నిర్మాణాలను అడ్డుకుంటాం

**- ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి**

*చొప్పదండి ప్రబాతవార్త:*

మండలంలో క్రైస్తవ జనాబా లేకున్న అక్రమంగా నిలుస్తున్న చర్చీలను వాటి నిర్మాణాలను అడ్డుకుంటామని బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఎంపిటిసిల ఫోరం మండల కన్వీనర్ సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి అన్నారు. ఈ మేరకు మండల తహసీల్దార్ అంబటి రజితకు వినతి పత్రం అందజేసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని అనేక గ్రామాలలో ఎక్కడ కూడా క్రైస్తవులు లేనప్పటికి ఒక్కొక్క గ్రామంలో 2,3 చర్చీలు నిర్మించి మత మార్పిడిలకు పాల్పుడుతున్నారని ఆరోపించారు. ఏసయ్య ప్రార్థనలు చేస్తే జబ్బులు తగ్గుతాయని క్రైస్తవంలోకి పేద ప్రజలను మబ్యపెట్టి చట్టవ్యతిరేకంగా మోసం చేస్తూ మత మార్పిడి చేస్తున్నారని అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో క్రైస్తవ జనాబా ఎంత ఉన్నారో, రెవెన్యూ లెక్క తెల్చి చెప్పాలని అన్నారు. నిర్మిస్తున్న చర్చీలను వాటి నిర్మాణలను తక్షణమే అపాలని డిమాండ్ చేశారు.



# మేదరి సంఘం అధ్యక్షునిగా మదిరే లచ్చయ్య

*చొప్పదండి ప్రబాతవార్త:*

మండల మేదరి సంఘం అధ్యక్షునిగా మండల పరిదిలోని గుమ్లాపూర్ గ్రామానికి చెందిన మదిరే లచ్చయ్య ఎన్నికయ్యారు. ఈమేరకు జిల్లా ఎన్నికల కన్వీనర్‌మొలుమురి రమేష్ అధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా ఆయన అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఉపాధ్యాక్షులుగా సులువ రాజేంద్రప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా బొమ్మిడి రాజేందర్, కోశాధికారిగా పిల్లి సురేందర్, ప్రచార కార్యదర్శిగా బొమ్మిడి తిరుపతి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మదిరే చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శిగా దండుగుడు సంపత్, కార్యవర్గ సభ్యులుగా పలువురు ఎంపికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం మాట్లాడుతూ సంఘ నిబందనలకు లోబడి సంఘ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఎన్నికల పరిశీలకునిగా జిల్లా అధ్యక్షులు ఏకుల రాజనర్సు ప్రధాన కార్యదర్శి మదిరే రవీందర్, ప్రచార కార్యదర్శిగా మదిరే గంగాధర్‌లు వ్యవహరించారు.



# మానసిక ఆరోగ్యమే మహాబాగ్యం

**- టిపిఏ జిల్లా అధ్యక్షులు ఎజ్రా మల్లేశం**

*చొప్పదండి ప్రబాతవార్త:*

విద్యార్థులకు మానసిక ఆరోగ్యమే మహాభాగ్యంగా నిలుస్తుందని తెలంగాణ సైకాలాజిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎజ్రా మల్లేశం అన్నారు.ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్బంగా పట్టణంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ కరోనా నేపథ్యంలో ప్రపంచంలో నెలకొన్న ఆర్థిక ఆరోగ్య సామాజిక అసమానతలను విస్తరించాయని అన్నారు. నేటి విద్యార్థులు విద్యను కష్టంగా కాకుండా ఇష్టంగా మలుచుకుని చదువుకుంటే విద్యారంగంలో రాణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గుండెటి వెంకటరమణ, పలువురు ఉపన్యాసకులు పాల్గొన్నారు.



# ప్రశాంత్‌రెడ్డికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మానాల ప్రజాప్రతినిధులు

*రుద్రంగి, ప్రభాతవార్త :*

విజయ దశమి (దసరా)ని పురస్కరించుకొని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిని మానాల ప్రజాప్రతినిధులు కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం వేల్పూర్‌లోని మంత్రి నివాసంలో వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, మండల అధ్యక్షుడు దెగావత్ తిరుపతి, బాధనవేని రాజారాం, గ్రామశాఖ అధ్యక్షుడు నాయిని రాజేశం కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మానాల అభివృద్ధి కార్యక్రమాలు అడిగి తెలుసుకున్నారు. గిరిజన ట్రైబల్ స్కూల్ నిర్మాణ డివిజన్లు ఇంజనీరింగ్ అధికారితో ఫోన్‌లో మాట్లాడి పాఠశాల నిర్మాణ పనుల గురించి తెలుసుకొని త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు.



# అయ్యప్ప భక్తులకు ఘన స్వాగతం

*చందుర్తి, ప్రభాతవార్త :*

శబరిమల అయ్యప్ప సన్నిధానానికి మెట్‌పల్లి పట్టణం నుండి బయలుదేరిన అయ్యప్ప స్వాములు పసునూరి శ్రీనివాస్ స్వామి, బిల్లా రమేష్ స్వామి, బాశెట్టి రమేష్, జగన్మోహన్, భాస్కర స్వాములకు చందుర్తి అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలోని మూడపల్లి గ్రామంలోని శ్రీవెంకటేశ్వర దేవాలయంలో సోమవారం స్థానిక అయ్యప్ప సేవా సమితి సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహాపాదయాత్ర వెళుతున్నటువంటి అయ్యప్ప స్వాములకు అయ్యప్ప స్వామి ఆయురారోగ్యాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురు స్వామి, మేడిశెట్టి రాజు, సింగిల్విండో అధ్యక్షులు తిప్పని శ్రీనివాస్, మర్రి మల్లేశం, చిలుక భూమేష్, పోతరాజు రవి తదితరులు పాల్గొన్నారు.



# నూతన కమిటీ ఎన్నిక

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండలంలోని ఓబులాపూర్ గ్రామ రెడ్డి సంక్షేమ సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా వంగ తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులుగా వంగ రవీందర్‌రెడ్డి, క్యాషియర్‌గా వంగ రాజురెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వంగ వంశీరెడ్డి, కోశాధికారిగా వంగ శ్రీనివాస్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెడ్డి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌తో ప్రాణాంతక వ్యాధులు

*రామడుగు ప్రబాతవార్త:*

ప్లాస్టిక్‌తో పర్యావరణానికి హాని కలగడమే కాకుండా క్యాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులు కూడా వస్తాయని రామడుగు సర్పంచ్ పంజాల ప్రమీల జగన్‌మోహన్‌గౌడ్ అన్నారు. సోమవారంగ్రామ పంచాయితి కార్యాలయంలో సర్పంచ్ పంజాల ప్రమీల జగన్‌మోహన్ గౌడ్ అధ్యక్షతన ప్లాస్టిక్ నిషేదంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ముఖ్య అథితిగా హాజరైన ఎంపిడిఓ ఎన్ఆర్ మల్హోత్ర మాట్లాడుతూ తడిపొడి చెత్తను వేరు చేయాలని ప్లాస్టిక్ కవర్లను వాడకుండా పేపర్ బ్యాగులను ఉపయోగించాలని సూచించారు. అనంతరం మహిళలతో గ్రామాన్ని ఆరోగ్యంగా ఉంచాలనే నినాదాలతో ప్రతిజ్ఞ చేయించారు. ఇక నుండి గ్రామంలో ఎవరైనా ప్లాస్టిక్ వాడినా అమ్మినా ఐదువేల రూపాయల జరిమాన పంచాయితి పాలకవర్గ సభ్యులు విదిస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో సెక్రటరీ రేవంత్‌రెడ్డి, ఐక్య సంఘాల అంగన్‌వాడి టీచర్లు అశా వర్కర్లు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# జమ్మికుంట మార్కెట్‌లో పత్తి కొనుగోళ్ళు ప్రారంభం

### -- పత్తి గరిష్ట ధర రూ. 8301

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పత్తి మార్కెట్‌లో సోమవారం పత్తి కొనుగోళ్ళు ప్రారంభమయ్యాయి. సోమవారం జమ్మికుంట మార్కెట్‌కు రైతులు తీసుకువచ్చిన పత్తికి గరిష్ట ధర రూ. 8301 చెల్లించి ఖరీదారులు పత్తిని కొనుగోలు చేశారు. జమ్మికుంట మార్కెట్ యార్డుకు రైతులు సుమారుగా 20 వాహనాలలో విడిపత్తి, 50 బస్తాలు కొత్త పత్తి తీసుకురాగా మార్కెట్ వైస్ చైర్మన్ టంగుటూరి రాజ్‌కుమార్ వీటికి ముహుర్తం చేసి కొబ్బరికాయ కొట్టి రైతులకు సన్మానం చేసి స్వీట్లు తినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రైతులు పండించిన సరుకులను నేరుగా మార్కెట్ యార్డుకు తీసుకువచ్చి అధిక ధరలు పొందాలని సూచించారు. రైతులు పండించిన పత్తికి నీరు చల్లకుండా తేమ శాతం తక్కువ వేస్తే మంచి ధర లభిస్తుందని రైతులకు తెలిపారు. సోమవారం వచ్చిన కుళ్ళ పత్తికి గరిష్టంగా 8,211 రూపాయలు, అలాగే బస్తాలకు గరిష్టంగా 8,301 రూపాయలు ధర పలికిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ఎండి. అక్బర్ పాషా, పత్తి ఖరీదు దారులు, ఆడ్తి దారులు, మార్కెట్ సూపర్‌వైజర్ లక్ష్మణ్, జెయంఎస్ ఎండి. సాబీర్ బాబా, మార్కెట్ సిబ్బంది, గుమస్తాలు, హామాలీలు, దాడువాయిలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## గోదావరి అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదానం

జమ్మికుంట, ప్రభాత వార్త:

అంతర్జాతీయ రక్తదానం దినోత్సవ వార్షికోత్సవాల్లో భాగంగా గోదావరి అర్బన్ మేనేజింగ్ డైరెక్టర్ ధనుంజయ్ తాంబేకర్ ఆదేశాల మేరకు జమ్మికుంట శాఖ మేనేజర్ కొండ కుమారస్వామి ఆధ్వర్యంలో గోదావరి అర్బన్ శాఖలో రక్తదానం చేశారు. అనంతరం కొండ కుమార్ స్వామి మాట్లాడుతూ.... రక్తదానం చేయడం అంటే ఒక మనిషిని బ్రతికించడం అని, రక్తదానం ప్రాణదానంతో సమానం అన్నారు. ఆపరేషన్ సమయంలో రక్తహీనతతో బాధపడే వారికి, రోడ్డు ప్రమాదాలు జరిగిన సంఘటనలో గాయపడిన వారికి సకాలంలో రక్తమందక చనిపోయిన వారు అధిక సంఖ్యలో ఉంటున్నారని అటువంటి సమయంలో రక్తం విలువ ప్రాణంతో సమానం కావున ఆరోగ్యవంతమైన వారు రక్తదానం చేసి అనేక లక్షల మంది ప్రాణాలను కాపాడాలని, అవగాహన కల్పించి చైతన్యపరచడమే ఈ రక్తదాన దినోత్సవ పరమార్థం అన్నారు. ప్రతి దేశంలో వారి అవసరాల మేరకు రక్తం నిలువ ఉండాలంటే రక్తదాతల సంఖ్య పెరగాలన్నారు. రక్తదానం చేయడం వల్ల ఏ రక్తమైన అనారోగ్యాలు రావాలని ఏమైనా అపోహాలు ఉంటే తొలగించి రక్తదాతలను ప్రోత్సాహించి అనేక మంది ప్రాణాలు నిలబెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట బ్రాంచ్ మేనేజర్ కొండ కుమారస్వామి, సిబ్బంది, సతీష్, సుజన్ కుమార్, జ్యోతి, ఎండి. రావు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:

జిల్లా మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాలికలకు కూడా బాలురతో సమానంగా హక్కులు ఉంటాయని వారికి విద్య కుటుంబం సమాజంలో సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత అందరిపైన ఉందని, సమగ్ర బాలల పరిరక్షణ జిల్లా అధికారి రమేష్ అన్నారు. 0 - 18 సంవత్సరాల లోపు పిల్లలకు వారి యొక్క హక్కులకు భంగం కలిగితే జాతీయ స్థాయిలో వారి హక్కుల పరిరక్షణకు ఏర్పాటు చేయబడిన ఉచిత నిరంతర ఫోన్ సౌకర్యం గల చైల్డ్ లైన్ 1098 కి సమాచారం అందించి సహాయం పొందాలని కరీంనగర్ జిల్లా చైల్డ్ లైన్ 1098 సభ్యుడు కుమారస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. పురుషోత్తం మూర్తి, ఉపాధ్యాయులు రవి, కిరణ్, వసంత, హేమలత, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కొవ్వొత్తులతో ఘనంగా ములాయం సింగ్ యాదవ్‌కు నివాళులు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం హరిపురం గ్రామంలో అఖిల భారత యాదవ మహాసభ మాజీ జాతీయ అధ్యక్షులు ములాయం సింగ్ యాదవ్ మరణించిన సందర్భంగా వారికి కొవ్వొత్తులతో యాదవ సంఘం రాష్ట్ర నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... భారత దేశంలోనే అతిపెద్ద రాష్ట్రంగా పేరుగాంచిన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి 3 సార్లు సిఎంగా, కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా వారి సేవలు మరువలేనివని, యాదవ జాతి అభ్యున్నతికి వారు కృషి మరువలేనిదని, భారతదేశంలోని అన్ని రాష్ట్రాల యాదవుల కొరకు సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి వారి అభివృద్ధి ఎంతో కృషి చేశారని సమాజ్‌వాది పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తన వంతు మద్దతు ఇచ్చి సహకరించారని వారన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల చంద్రయ్య, గుండేటి కిటస్వామి, మకోటి ఓదెల, తోట రాజకొమురయ్య, గుండేటి కనకయ్య, జంగం కొమురయ్య, గరవేని కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



## బాధితులకు అండగా సిఎం కేసీఆర్

### -- ఎంపిపి

వీణవంక, ప్రభాత వార్త:

ఆపదలో ఉన్న బాధితులకు సిఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నడని ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపిపి కార్యాలయంలో ప్రభుత్వం నుండి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 8 మంది వ్యక్తులకు సహాయనిధి చెక్కులు మంజూరు కాగా ఎంపిపి రేణుక తిరుపతి రెడ్డితో పాటు జడ్పిటిసి వనమాల సాధావ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘుపాల్, సర్పంచ్ నర్సయ్యలు బాధితులకు అందజేశారు.



## ఆపదలో ఉన్న వారికి భరోసా కల్పిస్తున్న కౌన్సిలర్ శ్రీపతి నరేష్

జమ్మికుంట, ప్రభాత వార్త:

ఆపదలో ఉన్న వారికి ఆరో వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ అండగా ఉండి నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నారు. ఎవరికి ఆపద వచ్చిన నేను ఉన్న అని వ్యవహరించే కౌన్సిలర్ శ్రీపతి నరేష్ తానే స్వయంగా మృతి చెందిన వ్యక్తిని అంబులెన్స్‌లో ఎక్కించుకొని ఇంటిదాకా తీసుకెళ్ళారు. సోమవారం హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన మహ్మద్ బాబు(63) అనే వ్యక్తి మసాలా వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగించేవారు. ఊరికి వెళ్ళి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని తన ఇంటికి వచ్చి ఆకస్మాత్తుగా కింద పడడంతో అతన్ని శ్రీరామ హస్పటల్‌కి తీసుకువెళ్ళిన వెంటనే డాక్టర్లు పరీక్షించి అతను గుండెపోటుతో మృతి చెందారని తెలిపారు. ఎవరికి ఏ ఆపద వచ్చిన ముందుండి నడిచి అండగా నిలిచి వారి కష్టసుఖాల్లో నేనున్నానని భరోసా కల్పిస్తున్న కౌన్సిలర్ శ్రీపతి నరేష్‌కు హాట్సాప్ చెప్పాల్సిందే.



## నిరుపేదలకు అండగా నిలిచిన నల్ల మనోహార్ రెడ్డి

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ముదుపు సారయ్య ఇటీవల మరణించగా సారయ్య ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి 5వేల రూపాయలను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్ల మనోహార్ రెడ్డి ఆర్థిక సహాయం అందించి నిరుపేదలకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా మనోహార్ రెడ్డికి మృతుడి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. మనోహార్ రెడ్డి వెంట నల్ల ఫౌండేషన్ సభ్యులు జీల రాజేందర్, బోడక్క కుమార్, మారేడుగోండా రమేష్, ప్రశాంత్, శేఖర్, సమ్మయ్య, చిరంజీవి, నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## రసాభాసగా విండో సమావేశం

### -- సంఘాభివృద్ధికి కృషి చేస్తా

### -- చైర్మన్

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలోని సహకార సంఘం ఆవరణలో సోమవారం జరిగిన విండో సర్వసభ్య సమావేశం రసాభాసగా జరుగగా, విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి పాలకవర్గ సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. సొసైటి పాత బకాయిలను వ్రాత పూర్వకంగా చూపించాలని డైరెక్టర్ సమ్మిరెడ్డి అదే విధంగా బార్‌దాన్ గోల్‌మాల్‌పై మధుసూదన్ రెడ్డి ఎరువుల స్టాక్ పాయింట్లు ఎందుకు ఏర్పాటు చేయలేదని కాంగ్రెస్ నేత హుస్సేన్ రెండు కొబ్బరి కాయల రికవరీ ప్రశ్నించడంతో స్పందించిన చైర్మన్ భాస్కర్ రెడ్డి అన్నింటిపై సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.... పాలకవర్గం, సంఘ సభ్యుల సహాకారంతో సంఘాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, పాల్గొన్నారు.



## పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టు పనులను

# సత్వరం పూర్తి చేయాలి

- గోదావరి బేసిన్‌లోని సూక్ష్మ, మధ్యతరహా ప్రాజెక్టుల పురోగతిపై మంత్రి అల్లోల సమీక్ష
- ప్రాజెక్టులు, బ్యారేజీలు, చెక్‌డ్యాంలు, లిఫ్ట్ ఇరిగేషన్, ప్రాజెక్టులపై సుదీర్ఘ చర్చ

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టు పనులను సత్వరం పూర్తి చేయాలని, రెండవ దశలో కొత్త చెక్‌డ్యాంల నిర్మాణానికి సంబంధించి నియోజకవర్గాల వారీగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆదేశించారు. సీఎం కేసీఆర్ ఆదేశాలమేరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టు పనుల పురోగతిపై ప్రభుత్వ విప్ బాల్క సుమన్, ఎమ్మెల్యేలు జోగురామన్న, రాథోడ్ బాపురావు, విఠల్‌రెడ్డి, రేఖాశ్యాంనాయక్, కోనేరు కోనప్ప, దుర్గం చిన్నయ్య, నీటిపారుదలశాఖ స్పెషల్ సీఎస్ రజత్‌కుమార్, సీఎంఓ కార్యదర్శి స్మితా సబర్వాల్, ఈఎన్‌సీ మురళీధర్, ఆదిలాబాద్ సీఈ టి.శ్రీనివాస్, మంచిర్యాల సీఈ జి.శ్రీనివాస్‌రెడ్డి, సిఎంఓ ఎస్ఈ శ్రీధర్‌దేశ్‌పాండే, ఇతర నీటిపారుదలశాఖ అధికారులతో సోమవారం అరణ్య భవన్‌లో మంత్రి సమీక్షించారు. సాగునీటి అవసరాలు, చేపట్టాల్సిన పనులపై ప్రజాప్రతినిధులు సమావేశంలో వివరించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పుష్కలంగా నీటి వనరులు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవడానికి సీఎం కేసీఆర్ పలు ప్రాజెక్టులు, బ్యారేజీలు, లిఫ్ట్ ఇరిగేషన్, చెక్‌డ్యాంల నిర్మాణానికి పెద్దపీట వేశారు. రెండవ దశలో మరిన్ని చెక్‌డ్యాంలు నిర్మించాల్సిన అవసరం ఉందని ప్రజాప్రతినిధులు కోరారు. నియోజకవర్గాల వారీగా చెక్‌డ్యాంల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని



మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నవంబర్ లేదా డిసెంబర్ వరకు టెండర్ల ప్రక్రియ పూర్తిచేయాలని సూచించారు. చెక్‌డ్యాంల నిర్మాణం ప్యాకేజీ 27,28 పనులు పూర్తయితే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని మంత్రి తెలిపారు. చనాక-కొరాట, ప్రాణహిత నీల్వాయి, జగన్నాథపూర్, కుమ్రంభీం, వార్ధా, కుప్తి ప్రాజెక్టులు చెన్నూర్, లక్ష్మీపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్యాకేజీ 27,28 సదర్మాట్ బ్యారేజీ, కడెం వరద ముంపు ప్రాంతాల్లో కరకట్టల (ప్రొటెక్షన్ వాల్) నిర్మాణాలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. లక్ష్మీపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు సంబంధించి అటవీ అనుమతుల ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు.

**వరద ముంపు ప్రాంతాల్లో కరకట్టల నిర్మాణం..**

భారీ వర్షాల వల్ల భైంసా పట్టణం, నిర్మల్ నియోజకవర్గం, మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్, సిర్పూర్ కాగజ్‌నగర్ నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాలు ముంపుకు గురవుతున్నాయని, వరద ప్రభావిత ప్రాంతాల్లో శాశ్వత రక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు అభిప్రాయపడ్డారు. సమగ్ర అధ్యయనం చేసి భద్రాచలం తరహాలో వరద ముంపు ప్రాంతాల్లో కరకట్టల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.

**వార్ధా బ్యారేజ్ నిర్మాణానికి డిపిఆర్ సిద్ధం చేయాలి...**

వార్ధా నదిపై బ్యారేజ్ నిర్మాణం కోసం డిపిఆర్‌ను తయారు చేసి అక్టోబర్ నెల చివరి నాటికి నీటిపారుదలశాఖ అధికారులకు సమర్పించాలని, వాప్కోస్ కన్సల్టెన్సీని మంత్రి ఆదేశించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన ప్యాకేజీ 28లో పనులు పూర్తి చేయడంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ఆ పాత కాంట్రాక్టర్‌ను తొలగించి రివర్స్ టెండర్ నిర్వహించి పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, కాల్వలపై వంతెనలు నిర్మించాలని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి కోరారు. దీనికి సంబంధించిన ఫైల్ పరిశీలనలో ఉందని, ఈ ప్రక్రియ పూర్తిచేసి పనులు ప్రారంభమయ్యేలా చూస్తామని అధికారులు వివరించారు. సిర్పూర్ నియోజకవర్గంలో పెద్దవాగు పొంగిపొర్లుతుండటంతో రాకపోకలు స్తంభించి ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అవసరం ఉన్నచోట వంతెనలు నిర్మించాలని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కోరారు.

## కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త





### ఘనంగా బతుకమ్మల నిమజ్జనం

సిరికొండ, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బతుకమ్మ నిమజ్జనం వేడుకలు ఘనంగా నిర్వహించారు. గత నెలలో బతుకమ్మను తోడి ప్రతి రోజు తీరొక్క బతుకమ్మ పేర్లతో మహిళలు బతుకమ్మలను భక్తిశ్రద్ధలతో పూజించారు. సోమవారం మండల కేంద్రంలోని మహిళలు తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి భక్తి శ్రద్ధలతో వారి వారి బతుకమ్మలను స్థానిక వాగులో నిమజ్జనం చేశారు. మహిళలు బతుకమ్మల దగ్గర సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు వేస్తూ ఘనంగా సాగనంపారు. బతుకమ్మ నిమజ్జనానికి కావాల్సిన సదుపాయాలను స్థానిక సర్పంచ్ ఏర్పాటు చేశారు.



కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శులు

### పంచాయతీ కార్యదర్శులకు అవగాహన

సిరికొండ, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులతో మండల అభివృద్ధి అధికారి సురేష్ సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో జాతీయ పంచాయతీ అవార్డు-2023, నామినేషన్ల కోసం పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే ప్రస్తుతం గ్రామ పంచాయతీలలో కొనసాగుతున్న పోడు భూముల సర్వేలో జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం ప్రతి పంచాయతీ కార్యదర్శి విధిగా పాల్గొనాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

### ఘనంగా పోస్టల్ వారోత్సవాలు

దహెగాం,ప్రభాతవార్త



మండల కేంద్రంలోని పోస్టాఫీసులో జాతీయ, అంతర్జాతీయ పోస్టల్ వారోత్సవాలను గ్రామ ప్రజల సమక్షంలో కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. పోస్టాఫీసులోని పొదుపుఖాతాల గురించి వివరించి వంద మందితో పొదుపు ఖాతాలను తెరిపించడం జరిగిందని రేచిని సబ్‌పోస్టాఫీసు సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ మండల అధ్యక్షుడు కంభగోని సంతోష్‌గౌడ్, బీపిఎంలు వీరయ్య, చాంద్ పాషా, విజయ్, రామారావు, నాగేశ్వర్‌రావు, సత్యనారాయణ, పోస్టాఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

### ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రజాలైఫ్‌కేర్ ఆసుపత్రిలో ప్రతీ మంగళవారం నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజా బంధు ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య శిబిరానికి వచ్చే వారు ఆధార్‌కార్డు జిరాక్స్, రేషన్ కార్డుతో పాటు రెండు పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటోలు వెంట తీసుకుని రావాలని తెలిపారు. ఇతర వివరాల కోసం ప్రజా లైఫ్‌కేర్ కేర్ హాస్పటల్ 8008880802 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

### స్పందించిన ఆర్మీ అధికారి..

**- పాఠశాలకు ఆర్థిక సహాయం**

కెరమెరి,ప్రభాతవార్త



విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయిని అధిరోహించాలని ఆర్మీ అధికారి రాజశేఖర్ అన్నారు. సోమవారం జాతీయ ఉత్తమ గ్రహీత కాడెళ్ల రంగయ్య పాఠశాలను సందర్శించి మాట్లాడారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా మారుమూల గ్రామమైన సావర్‌ఖేడ పాఠశాల గురించి పత్రికల్లో కథనాలు చదివి స్పందించి ఆ పాఠశాలకు రావడం జరిగిందన్నారు. పాఠశాల సూపర్100 పిల్లల భవిష్యత్ కొరకు తన వంతు సహాయంగా 50 వేల రూపాయలను కాడెళ్ల రంగయ్యకు అందజేశారు. ప్రతీ నెల 5 వేల రూపాయల చొప్పున 10 నెలలు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఇంత చిన్న పాఠశాలను జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన ఘనత రంగయ్య సొరదేనని అన్నారు. ఇలాంటి ఉపాధ్యాయులు ఉండటం విద్యార్థుల అదృష్టంగా భావించాలన్నారు. ఉపాధ్యాయుని సేవలను విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని విద్యార్థుల క్రమశిక్షణలో నడుస్తు వారి భవిష్యత్ బంగారు బాటలో కావాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులకు, దేశానికి గొప్ప పేరు తేవాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాధవ్‌రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు నారాయణ, శ్యామ్‌రావు, రమేష్, ఉపాధ్యాయ బృందం, గ్రామస్థులు పాల్గొన్నారు.

### ఘనంగా కుమురంభీం వర్ధంతి

నేరడిగొండ, ప్రభాతవార్త



మండలంలోని నాగాపూర్ గ్రామంలో కుమురంభీం వర్ధంతిని నాగాపూర్ గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. కుమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి

**- కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన భాజాపా నాయకులు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

నిర్మల్ జిల్లా, స్థానిక మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి నర్సాపూర్ జి మండల కేంద్రంలో చీరల పంపిణీ కార్యక్రమానికి హాజరై దళిత మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసి, కించపరిచి అవమానాలకు గురిచేసి వారిపై అక్రమ కేసులు పెట్టడం సరికాదని, అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని భాజాపా ఆధ్వర్యంలో సోమవారం రోజు కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ అలీకి వినతిపత్రం సమర్పించారు. అదేవిధంగా నిజమైన లబ్ధిదారులకఉ దళితబంధు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. మంత్రిపై అట్రాసిటి కేసు పెట్టినప్పటికీ పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా జిల్లా ఎస్పీతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీనిచ్చారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మ రాజు, పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, దళితమోర్చా జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్, జిల్లా ఉపాధ్యక్షురాలు అలివేలు మంగ, జిల్లా కార్యదర్శులు శ్రావణ్‌రెడ్డి, రాజేంధర్, నాయకులు శ్రీనివాస్, సీనియర్ నాయకులు అంజికుమార్‌రెడ్డి, డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లం భాస్కర్, రామోజీ నరేష్ తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా ప్రధానకార్యదర్శిని సన్మానించిన రజక సంఘం నాయకులు

నిర్మల్, ప్రభాతవార్త

దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని రజక సంఘంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకెట పోశెట్టినఇ సోమవారం రోజున రజక సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఇటీవలే జిల్లా కేంద్రంలో జరిగిన రజక సంఘం ఎన్నికలలో ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామానికి మొదటిసారిగా రావడంతో రజక సంఘం సభ్యులు శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు సకాపురం లక్ష్మణ్, గౌరీ రాజు, చిన్నోళ్ల పెద్ద భూమన్న, గౌరీ లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

## మానసిక ఒత్తిడి నివారణపై అవగాహన కార్యక్రమం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో వరల్డ్ హెల్త్ డే సందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో డాక్టర్ అల్లాడీస్ మైండ్ క్లినిక్ వారిచే పోలీసు క్లినిక్ వారిచే పోలీసు సిబ్బందికి మానసిక ఒత్తిడిని అధిగమించడానికి తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ ఒత్తిడి వల్ల పోలీసు సిబ్బంది పడుతున్న బాధలు ఏ విధంగా అధిగమించాలో ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. ఒత్తిడి వల్ల మెదడుపై ఎక్కువగా ప్రభావం పడుతుందని, వీటిని అధిగమించడానికి సెల్ఫ్ అబ్జర్వేషన్, చూసే విధానం ఆలోచించే విధానం, సమస్యల పరిష్కారం, టైం మేనేజ్మెంట్ వాటి వల్ల ఒత్తిడిని తగ్గించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఏఆర్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ రామకృష్ణ, ఆర్ఎస్ఐ సాయి, రవికుమార్, పోలీసు సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.




మానసిక ఒత్తిడిపై పోలీసు సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## లోకేశ్వరంలో శివాలయం హుండీ లెక్కింపు

లోకేశ్వరం, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన లోకేశ్వరంలోని ప్రసిద్ద దేవాలయం లోకేశ్వరం శివాలయంలో సోమవారం హుండీ లెక్కింపు, దుర్గామాత అమ్మవారి చీరల వేలంపాటను ఆలయ కమిటి, గ్రామాభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో నిర్వహించారు. మొత్తం 65 వేల 450 రూపాయల నగదు ఆదాయం సమకూరినట్లు కమిటి వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సౌజన్య కపిల్, ఎంపిటిసి జైసాగర్‌రావు, ఆలయ కమిటి సభ్యులు కొండాపురం రాజశేఖర్, విడిసి సభ్యులు భూమేష్, సుభాష్‌రెడ్డి, డాక్టర్ రాంప్రసాద్, సాయికృష్ణ, గోనేటి జగదీష్, చాకలి కృష్ణ, తుంగెన వెంకటేష్, విలేజ్ వర్కర్ కరంట్ ముత్యం, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్‌ఏల నిరసన

ముథోల్,ప్రభాతవార్త

తమ న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలని కోరుతూ 78 రోజుల నుండి వీఆర్‌ఏలు సమ్మె బాటలో కొనసాగుతున్నారు. సమ్మెలో భాగంగా సోమవారం రోజున మండల కేంద్రమైన ముథోల్‌లోని తహసీల్దార్ కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలిపారు. వీఆర్‌ఏలు తహసీల్దార్ కార్యాలయాన్ని దిగ్బందం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వీఆర్‌ఏల సంఘం అధ్యక్షుడు వరంగటి రాము మాట్లాడుతూ తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ శాంతియుత మార్గంలో సమ్మె కొనసాగిస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదని వాపోయారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏల సంఘం ఉపాధ్యాక్షుడు గంగాధర్, సభ్యులు సాయన్న, సాయినాథ్, ధమ్మ మిత్ర తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

దహెగాం,ప్రభాతవార్త



పట్టుకున్న బియ్యంతో టాస్క్‌ఫోర్స్ అధికారులు

అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ సుధాకర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం. మండల కేంద్రంలోని మార్కెట్ ఏరియాలో ఉన్న తోట రాజన్న ఇంట్లో అక్రమ రేషన్ బియ్యం మహారాష్ట్రకు తరలించేందుకు నిల్వ ఉంచినట్లు తమకు అందిన పక్కా సమాచారం మేరకు ఇంట్లో తనిఖీలు నిర్వహించగా నిల్వ ఉంచిన 20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకుని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించి అతినపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ తనిఖీల్లో టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ సందీప్‌కుమార్, కానిస్టేబుల్ మధు, తిరుపతి,రమేష్, విజయ్, సంజీవ్‌లు ఉన్నారు.

# నిర్మల్ వార్త



## పీఆర్‌టియూ మండల అధ్యక్షుడికి సన్మానం

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ మండల పీఆర్‌టియూగా ఎన్నికైన రాస్పల్లి ఎంపిపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అవదూత చంద్రశేఖర్‌ను ఘనంగా సన్మానించారు. పాఠశాల సహోపాధ్యాయుడు శ్రీకాంత్, ఎంపిపిఎస్ రెగ్రెగూడ ప్రనధానోపాధ్యాయుడు సంతోష్, ఎంపిపిఎస్ సార్సాల ఓల్డ్ ఉపాధ్యాయుడు నగేష్, కాంప్లెక్స్ సీఆర్‌పి ఉమేష్, పాఠశాల విద్యార్థులు, పూర్వ విద్యార్థులు శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అన్నదాన సత్రంలో టీఎస్ ఆర్‌టిసి కళాజాత బృందం ప్రచారం

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ పట్టనంలోని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నిత్యాన్నదాన సత్రంలో టీఆర్ఎస్ ఆర్టిసి కళాజాత బృందం ప్రకారం చేశారు. కరీంనగర్ జూన్‌ఆల్ కళాజాత బృందం ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ బస్టాండ్‌లో కళాజాత బృందం ప్రచారం నిర్వహించిన అనంతరం అన్నదాన సత్రంలో విద్యార్థులు రద్దీగా ఉండడంతో ఆర్టీసి బస్సు ప్రయాణం సురక్షితమని పాటలు పాడుతూ అవగాహన కల్పించారు. అన్నదాన సత్రానికి వచ్చిన కళాజాత బృందం సభ్యులకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, కళాజాత బృందం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీజీవో ఉమ్మడిజిల్లా అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

నిర్మల్, ప్రభాతవార్త

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా టీజీవో అధ్యక్షుడు ఆజ్మీర శ్యాంనాయక్ జన్మదిన వేడుకలను లంబాడా హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం రోజున ఆయన పుట్టిన రోజు సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బాణావత్ గోవింద్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాదవ్ అశోక్ నాయక్, ఏఆర్ఎస్ వ్యవస్థాపకుడు ఆజ్మీర శంకర్ నాయక్, ఆత్మ చైర్మెన్ సతీష్, టీఆర్ఎస్ నాయకులు గజేంధర్, విలాస్, రోహిదాస్, రాజేంధర్ నాయక్, స్టిఫెన్ కడెం మండల ప్రధాన కార్యదర్శి తదితరులు ఆయన నివాసానికి వెళ్లి గజమాలతో సత్కరించి శాలువతో సన్మానించారు. అనంతరం శ్యాంనాయక్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.



## వార్షిక ప్రణాళిక, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలపై అధికారుల సమీక్ష



గోదావరిఖని, ప్రభాతవార్త.

వార్షిక ప్రణాళిక, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలపై సింగరేణి ఆర్జీ 1 జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో కార్పొరేట్ ప్రాజెక్ట్ ప్లానింగ్ జీఎం నర్సింహ రావు, ఐఅండ్ఎం జీఎం టి.శ్రీనివాస్, ఏజీఎం ఇఅండ్ఎం బిజివిఎస్ఎన్ మాచరయ్య, ఆర్జీ రీజియన్ క్వాలిటీ జీఎం కెవి రావు, ఆర్జీ 1 ఇన్‌ఛార్జి జీఎం బి.సైదులులు ఏరియాలోని వివిధ డిపార్ట్‌మెంట్స్ అధికారులతో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఓటూజీఎం రాంమోహన్, ఏజెంట్స్ 11వ ఇంక్లయిన్ చిలుక శ్రీనివాస్, జిడికె 5 ఓసిపి పీవో చంద్రశేఖర్, ఫైనాన్స్ ఏజీఎం రామక్రిష్ణ, డిజీఎం ఏరియా వర్క్‌షాప్ మదన్ మోహన్, డిజీఎం ఐఇడి ఆంజనేయులు, డిజీఎం సివిల్ నవీన్, ఎస్టేట్ ఆఫీసర్ బాలసుబ్రహ్మణ్యం, అన్ని గనుల మెనేజర్లు, ఇతర అధికారులున్నారు.

## సిపిఎంఎఫ్ కార్యాలయం ముందు ధర్నా

– పెన్షన్ పెంపుదలకు కృషి చేయాలని వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి రిటైర్డు ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం గోదావరిఖని ఐబి కాలనీలోని సిఎంపిఎఫ్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. బొగ్గు గని విశ్రాంత ఉద్యోగులకు, కార్మికులకు పెన్షన్ పెంపుదల చేయాలని డిమాండ్ చేస్తూ సెక్షన్ ఆఫీసర్ డి.రమేష్ కుమార్‌కు అసోసియేషన్ అధ్యక్షులు దండంరాజు రాంచందర్ రావు, ఉపాధ్యక్షులు ఆళవందార్ వేణు మాధవ్‌లు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా విశ్రాంత కార్మికులకు పెన్షన్ పెంపుదల జరగలేదని, దీని వల్ల చాలా మంది ఈ పెన్షన్‌పై ఆధార పడ్డ కుటుంబాలు పోషణకు అనేక అవస్తలు పడుతున్నారని వారు పేర్కొన్నారు. సిపిఎంపిఎఫ్ అధికారులు స్పందించి విశ్రాంత ఉద్యోగులు, కార్మికులకు వెంటనే పెన్షన్ పెంపుదల కోసం సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు.

## 53వ వార్షిక రక్షణ పక్షోత్సవాలపై సమీక్ష

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

53వ వార్షిక రక్షణ పక్షోత్సవాలపై సిమ్ టార్స్ సెంటర్‌లో సోమవారం



సమీక్షించారు. డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ హైదరాబాద్ రీజియన్ 2 సుప్రియో చక్రబర్తి, జీఎం సేఫ్టీ కార్పొరేట్ గురువయ్య, రక్షణ జీఎంలు, కన్వీనర్స్, రక్షణ టీం లీడర్స్ తనిఖీ సభ్యులతో ఈ సమీక్ష జరిగింది. ఈఈ సందర్భంగా నెల 14 నుంచి వార్షిక భద్రత పక్షం రోజుల పాటు గనులు, విభాగాలను తనిఖీ చేయడానికి 14 తనిఖీ బృందాలు ఏర్పాటు చేయడం జరిగింది. భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ గనులు, సిహెచ్‌పిలు, వర్క్‌షాప్‌లు, సబ్ స్టేషన్లు, ఉద్యోగుల కాలనీలు, సోలార్ పివి ప్లాంట్లు, ఎంవిటిసిలు, డిస్పెన్సరీలు క్షుణ్ణంగా తనిఖీ చేసి నిర్ణయించిన ప్రకారం మార్కులను వేయడం జరుగుతుంది. ఈ సమావేశంలో తనిఖీ చేసే విధానాలను, రక్షణ టీం లీడర్స్, తనిఖీ సభ్యులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో జీఎం రెస్క్యూ ఎస్.వెంకటేశ్వర్లు, ఆర్జీ రీజియన్ రక్షణ జీఎం ఎన్‌వి.రావు, ఎస్ఓటూజీఎం ఎస్.సాంబయ్య, రక్షణ జీఎంలు, అధికారులు, కన్వీనర్స్, రక్షణ టీం లీడర్స్, తనిఖీ సభ్యులున్నారు.

## నిరుపేద దళితులకే దళిత బంధు వర్తింపజేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

నిరుపేద దళితులకే దళిత బంధు వర్తించాలని, అప్పుడే సిఎం కెసిఆర్ నిరుపేద దళితు అభ్యున్నతికి ఆకాంక్షించి చేపట్టిన దళిత బంధు పథకానికి న్యాయం చేసిన వారవుతారని సిపిఐ నగర సహాయ కార్యదర్శి మద్దెల దినేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయితే రామగుండంలో దళిత బంధు నిరుపేద దళితులకు దక్కడం లేదని అన్నారు. స్థానికంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్లు దళిత బంధు పథకాన్ని అమ్ముకుంటున్నారని అన్నారు. వారికి దగ్గరి వారికి దళిత బంధు పథకాన్ని ఇప్పిస్తూ కమీషన్లు తీసుకుంటూన్నరని అన్నారు. దళిత బంధు పథకాన్ని నిరుపేదలకు అందకుండా స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్లు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. నగర పాలక సంస్థలో అభివృద్ధి పనులు చేసేందుకు, నిధులు తీసుకు రావడం చాతకాని కార్పొరేటర్లు దళిత బంధు అమ్ముకోవడానికి సిద్ధ పడటం సిగ్గు చేటని అన్నారు. రెండవ దశ దళిత బంధు హైకోర్టు ఆదేశాలు అమలు చేస్తామని దరఖాస్తుల ద్వారానే తీసుకుంటామన్న ఈ విషయంలో అధికారులకు సోయి లేదా ఆయన ప్రశ్నించారు. అధికారులు ఎసి గదుల నుంచి బయటకు వచ్చి అర్హులైన నిరుపేద దళితులకు దళిత బంధు ప్రకటించాలని డిమాండ్ చేశారు. దళిత బంధు రెండో దశలో అర్హులైన లబ్ధిదారులకే అందేలా తాము మళ్లీ కోర్టులో రీపిటిషన్ వేసేందుకు సిద్ధమవుతున్నట్లు దినేష్ తెలిపారు.

## యుపి మాజీ సిఎం ములాయం సింగ్ యాదవ్‌కు ఘన నివాళి

ముత్తారం, ప్రభాతవార్త.



ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మూలయం సింగ్ యాదవ్ అనారోగ్యంతో సోమవారం మరణించగా మండల కేంద్రంలో అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ ములాయం సింగ్ యాదవ్ ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా దేశంలోని యాదవుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ సంఘం మండల అధ్యక్షుడు మ్యారేడు గొండ రాజయ్య యాదవ్, యూత్ మండల అధ్యక్షులు చెలుకల జితేందర్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు కాసు తిరుపతి యాదవ్, మండల ఉపాధ్యక్షుడు కుమార్ స్వామి యాదవ్, కొడారి మల్లేష్ యాదవ్ తదితరులున్నారు.

## కమిషనర్‌కు సన్మానం

వేములవాడ, ప్రభాతవార్త :



స్వచ్ఛ సర్వేక్షన్‌లో జాతీయ స్థాయిలో అవార్డు అందుకున్న వేములవాడ పురపాలక సంఘం కమిషనర్ శ్యాంసుందర్‌రావును రాజన్న ఆలయ ఉద్యోగ సంఘం నాయకులు సోమవారం ఘనంగా సత్కరించి సన్మానించారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపి రాజన్న శేషవస్త్రంతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు సిరిగిరి శ్రీరాములు, టిఎన్జీవో కేంద్ర కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు చంద్రశేఖర్‌లు ఉన్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు పవిత్ర పుణ్యస్నానాలు ఆచరించి తలనీలాలు, కోడెమొక్కులు చెల్లించుకుని స్వామివారిని క్యూలైన్ల ద్వారా దర్శించుకున్నారు. నిత్య కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతంలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ పట్టణంలోని సంగీత నిలయంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు ఆధ్వర్యంలో 8 మంది లబ్ధిదారులకు 3 లక్షల 10 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే రమేష్‌బాబు నాయకత్వంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతోమంది పేదలకు ఆర్థికసాయం అందజేయడం జరుగుతుందని, ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందిపడే పేద కుటుంబాలు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తంలో ఆదుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మారం కుమార్, బింగి మహేష్, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, కోఆప్షన్ సభ్యులు బాబున్, నాయకులు గూడూరు మధు, రూరల్ మండల అధ్యక్షుడు గోస్కుల రవి, ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

## చరిత్ర విభాగానికి ఆచార్య కనకరత్నం బదిలీ

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 10, ప్రభాతవార్త:

కేయూ స్టూడెంట్ వెల్ఫేర్ సంచాలకులుగా నియమితులైన ఆచార్య కనకరత్నం యూనివర్శిటీ పీజీ కళాశాల సుబేదారి నుంచి బదిలీ అయి క్యాంపస్‌లోని చరిత్ర విభాగంలో విభాగాధిపతికి జాయినింగ్‌రిపోర్టు అందచేశారు. ఈ కార్యక్రమంలో కేయూ ఈసీ మెంబర్ ఆచార్య టి.మనోహర్, చరిత్ర విభాగాధిపతి ఆచార్య విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ3, ఏపిఎ క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభను కనపర్చాలి

రామగిరి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



ఆర్జీ3,ఏపిఎలో ఏరియాల్లోని క్రీడాకారులు కోల్ ఇండియా స్థాయిలో ప్రతిభ కనపర్చాలని ఏరియా పిఎం ఎం.దవీందర్ రెడ్డి టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్యలు అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలో డిపార్ట్‌మెంట్ అథెటిక్స్ పోటీలను సోమవారం పిఎం ఎం.దవీందర్ రెడ్డి టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభను కనపర్చి కోల్ ఇండియా స్థాయిలో ఎగురవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్ రావు, వెంకటే శ్వర్లు, వివి గౌడ్, చంద్రపాల్, ప్రసాద్, శ్రీనివాస్, చారి, నాగరాజు, జితెందర్,శెషగిరి, మహిళ క్రీడాకారులు శైలజ,దివ్య,సుమతి,మమత, తదితరులున్నారు.

## ఓసిపి2 పిఓను పరామర్శించిన నాయకులు

రామగిరి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

ఓసిపి2 పిఓ మచ్చ్యగిరి నరేందర్ తండ్రి ఇటీవలే మరణించగా



ఆయనను పలు యూనియన్ నాయకులు పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి2 పిఓ మచ్చ్యగిరి నరేందర్ తండ్రి మచ్చ్యగిరి నర్సయ్య గత వారం రోజుల క్రితం ఆనరోగ్యా కారణాలతో మృతి చెందారు. కాగా సోమవారం ఓసిపి2లోని వివిధ కార్మిక సంఘాల నాయకులు పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారి తండ్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు ఎన్. నర్సింహారెడ్డి, ఓసిపి2 ఫిట్ సెక్రటరీ ఊయ్యాల కుమార్ స్వామిగౌడ్, టీబిజికేఎస్ నాయకులు రామారావు, ఏఐటీయూసీ నాయకులు ఎంఆర్సి రెడ్డి, తదితరులున్నారు.

# రాహుల్‌గాంధీ ప్రధాని కావాలి

## -పీసీసీ రాష్ట్రకార్యదర్శి చేపూరి వినోద్

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 10, ప్రభాతవార్త:*



రాహుల్‌గాంధీ సంకల్పించిన భారత్‌జోడో యాత్ర దిగ్విజయం చేయాలని రాహుల్‌గాంధీ దేశ ప్రధాని కావాలని పీసీసీ రాష్ట్ర కార్యదర్శి చేపూరి వినోద్ కోరారు. భారత్‌జోడో యాత్ర తెలంగాణకు రాబోతున్న సందర్భంగా స్టేషన ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో వినోద్ ఆధ్వర్యంలో దైవజనులు సోమ వారం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈసందర్భంగా వినోద్ మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే పేదలకు న్యాయం జరిగిందని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం రోజురోజుకు గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెంచుతూ సామాన్యుని నడ్డి విరుస్తూ కార్పోరేట్ సంస్థలకు కొమ్ము కాస్తుందన్నారు. అదేవిధంగా దేశం లోని ప్రతీ కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు చాలని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అనడం హాస్యాస్ప దమన్నారు. అందుకే బీజేపీ ప్రభుత్వానికి సరైన బుద్ధిచెప్పడానికే రాహుల గాంధీ భారత్‌జోడో యాత్ర సంకల్పించడం జరిగిందన్నారు. దేశాన్నే ప్రభా వితం చేయగల ఈ యాత్ర ద్వారా ప్రజాస్వామ్య బద్దమైన పరిపాలన కొరకు కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావాలని రాహుల్‌గాంధీ ప్రధాని కావాలని వినోద్ ఈసం దర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఫెలోషిప్ వైస్ ప్రెసిడెంట్ దేవరం, బాల స్వామి, నిర్మలజ్యోతి, యాకుబ్, ఫాస్టర్ కె.ఆనందం, థామస్ పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులసాధనకోసం ఉద్యమించేది సీఐటీయు

*జఫర్‌గడ్, అక్టోబరు 10, ప్రభాతవార్త:*




దేశంలో, రాష్ట్రంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం హక్కులసాధనకోసం నిరంతరం కార్మిక ఉద్యమాలు నిర్వహించి వారికి అండగా ఉండేది సీఐటీయునేనని సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు అన్నారు. సీఐటీయు 8వ మండల మహాసభ మండల కేంద్రంలో నల్లతీగల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐటీయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొట్ల శ్రీనివాస్, రాపర్తి రాజు హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై మహాసభలో చర్చించామని, రాబోయే కాలంలో కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు నిర్వహిస్తామని, ఈ ఉద్యమాలకు అన్నిరంగాల కార్మికులను ఐక్యం చేస్తామన్నారు. మహాసభలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య, సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు సుంచు విజేందర్, సీఐటీయు మండల కన్వీనర్ సమ్మయ్య, కమిటీ సభ్యులు ఎండి.పాషా, ఆకుల సారంగం, బోయిన శ్రీనివాస్, సోమయ్య, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలను పరిష్కరించేందుకు చొరవచూపాలి

*జఫర్‌గడ్, అక్టోబరు 10, ప్రభాతవార్త:*

ప్రభుత్వం భూసమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపాలని తెలంగాణ రైతుసంఘం జనగామ జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య అన్నారు. సోమవారం జఫర్‌గడ్ మండలకేంద్రంలో రైతుసంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ అందచేశారు. ఈసందర్భంగా సోమయ్య మాట్లాడుతూ భూమిపట్టా సీలింగ్ భూదాన్ అసైన్ వంటి తప్పుగా ఉంటే వాటిని వెంటనే సరిదిద్దాలని వాస్తవ విస్తీర్ణం కన్నా పాస్‌బుక్‌లోతప్పుగా ఉంటే సరిదిద్దాలన్నారు. ప్రభుత్వ ప్రకటన చూసి రైతులు మీసేవలో దరఖాస్తులు చేసుకుంటే వీటితోపాటు సాదాబైనామా దరఖాస్తు చేసుకున్న వాటిని విచారించి అర్హులైన వారికి పట్టా పాస్‌బుక్కులు ఇవ్వాలన్నారు

# ప్రి-టార్గెట్ కమిటీ పర్యాటనపై సమావేశం

*రామగిరి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*



ఆర్జీ3 ఏరియా జనరల్ మేనేజర్ కార్యలయంలోని సమావేశ మదింరంలో ప్రి-టార్గెట్ కమిటీ పర్యాటనపై సోమవారం అధికారులు సమావేశమైయ్యారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా కార్యలయంలోని సమావేశ మదింరంలో ఏపిఎ (ఆర్జీ3 ఇంచార్జీ)జీయం ఎన్‌వికె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో 12న, 23-24 ఆర్థిక సంవత్సర బొగ్గు ఉత్పత్తి, ఓబి వెలికితీత, అంశాలపై చర్చించడంకు ప్రి-టార్గెట్ కమిటీ పర్యాటించనుంది. కాగా దానికి సంబంధించి యాక్షన్ ప్లాన్ తదితర అంశాలపై క్షణ్ణంగా సమిక్షించారు. ఈ సమావేశంలో కార్పొరేట్ జీయం సిపిపి సిహెచ్ నరసింహ రావు, ఆయా ప్రాజేక్టుల, వివిధ శాఖల అధికారులు మాచమయ్య, ఎలీషా, సీతారాం, భైద్య, రఘుపతి, రాధాకృష్ణ,నాగేశ్వర్ రావు, కాశి విశ్వేశ్వర్ రావు, శ్రీనివాస్, నాగరాజు తదితర అధికారులున్నారు.

# ప్రత్యేక పంచాయతీ ఏర్పాటుకు వినతి

*వీర్నపల్లి, ప్రభాతవార్త:*

కేలోతుతండాను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని



తండావాసులు సోమవారం కలెక్టర్ కార్యాలయానికి తరలివెళ్లారు. జనహిత కార్యక్రమంలో వినతి పత్రాలను సమర్పించారు. 300కు పైగా జనాభ ఉన్న తండాను అభివృద్ధి చేయడంలో జాప్యం చేస్తున్నారన్నారు. పారిశుధ్య నిర్వహణ సరిగ్గా లేక వ్యాధుల బారిన పడుతున్నామని ఆవేదన చెందారు. వీధి దీపాలు లేకపోవడంతో రోడ్లపై వెళ్లే క్రమంలో విషసర్పాల కనిపించడం లేవన్నారు. నీటి సౌకర్యం సరిగ్గా లేకపోవడంతో బోరుబావి నీటిని తాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్‌నాయక్‌తండా, రెడ్డితండా, కేలోతుతండా ప్రజలు పాల్గొన్నారు.

# వీఆర్‌ఏల పేస్కేలు జీవోను తక్షణమే విడుదల చేయాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 10, ప్రభాతవార్త:*



తమ డిమాండ్ల సాధనకై రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్‌ఏలు గత 78రోజులుగా నిరవధిక సమ్మెచేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వీఆర్‌ఏల పేస్కేల్ జీవోను తక్షణమే విడుదల చేయాలని జనగామ జిల్లా వీఆర్‌ఏల జేఏసీ చైర్మన్ తాళ్లపల్లిజయరాజ్ డిమాండ్ చేశారు. రాష్ట్రకమిటీ పిలుపుమేరకు సోమవారం డివిజన్‌కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం దిగ్బంధం కార్యక్రమంలో జయరాజ్‌పాల్గొని మాట్లాడారు. త్వరలోరాష్ట్ర ప్రభుత్వం వీఆర్‌లేకు తగున్యాయం చేస్తుందని ఆదిశగా తప్పకుండా అడుగులు వేస్తుందన్నారు. తమ మూడు డిమాండ్లు తప్పకుండా పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రెండుమూడు రోజుల్లో జేఏసీతో ప్రభుత్వం చర్చలకుపిలుస్తుందని రాష్ట్ర కమిటీ వేచిచూస్తుందని తెలిపారు. ఒకవేళ ప్రభుత్వం చర్చలకు పిలువని పక్షంలో సమ్మెను ఉధృతం చేయాల్సి ఉంటుందన్నారు. ఈనెల 12న వీఆర్‌ఏల సమస్యలపై రౌండ్‌టేబుల్ సమావేశం ఉందని, ఇందులో అన్నిరకాల నాయకులు పాల్గొంటారని తెలిపారు. అలాగే 15,16న యాదాద్రినుంచి ప్రగతి భవన్ వరకు పాదయాత్ర కొనసాగుతుందన్నారు. వీఆర్‌ఏలకు త్వరలో మోక్షం జరుగుతుందని, వీఆర్‌ఏలు ఎవరుకూడా అధైర్యపడకుండా ధైర్యంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో మండల జాక్‌చైర్మన్ పాలెపు శ్రీనివాస్, ఎలిశాల రాము, రాజ్‌కుమార్, శివ, కనకయ్య, రాజయ్య, రాజకుమార్, పోచయ్య, రాజు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

*హన్మకొండ కలెక్టరేట్, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. సోమవారం హన్మకొండ కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ సంధ్యాకరాణి నిర్వహించారు. వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా ప్రజలకు వెంటనే సేవలందించాలన్నారు. ప్రజావాణి కార్యక్రమం(90) దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వాసుచంద్ర, డీఆర్డీవో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్‌కుమార్, డిఐసి జీఎం హరిప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సాంబశివరావు, డిపివో జగదీశ్వర్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి మేన శ్రీను, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు అంతర్జాతీయ బాలిక దినోత్సవం

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

నేడు అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ఎం.సబిత ఒక ప్రకటణలో తెలిపారు. ఉదయం 11గంటలకు జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఉపేందర్‌రావు హాజరవుతారన్నారు. అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా విద్య సంవత్సరంలో పదవ తరగతి ఇంటర్మీడియట్‌లో టాప్ టెన్త్ అర్హత సాధించిన 20మంది విద్యార్థినీలకు నగదు పురస్కారం అందచేయనున్నట్లు తెలిపారు. జిల్లా పంచాయతీ విద్య, వైద్యరోగ్యశాఖ, సీడీపీవోలు, సంబందిత శాఖ అధికారులు సకాలలో హాజరుకావాలని సబిత పేర్కొన్నారు.

# ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం(వరల్డ్ మెంటల్ హెల్త్ డే)ను పురస్కరించుకొని, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, వరంగల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, కుటుంబ సంక్షేమ శాఖ సహకారంతో మల్లికాంబ మనోవికాస కేంద్రం, హన్మకొండలోని మేధో దివ్యాంగులైన చిన్నారులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జె.ఉపేందర్‌రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ దివ్యాంగులను ప్రతి ఒక్కరు అప్యాయతతో చేరదీయాలన్నారు. వారిని ఏ విషయంలోనూ తక్కువ చేసి చూడోద్దన్నారు. దివ్యాంగులకు సేవ చేస్తున్న సిబ్బందిని అభినందించారు. న్యాయ సేవలు సహకారం కోసం న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలన్నారు. తదుపరి అడీషనల్ డీఎంహెచ్‌వో డా.టి.మదన్‌మోహన్‌రావు మాట్లాడుతూ పిల్లలకు అన్ని రకాల రక్త పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందించడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో వీరికి కావలిసిన అన్ని రకాల వైద్య సేవలకు మమ్మల్ని సప్రదించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, డా. సి.ఉమారాణి, డా. మానస, అమ్మ, ప్రోగ్రాం ఆఫీసర్ వాణిశ్రీ, ఎస్ సమ్మారావు, డా.తేజస్విని, డా.అనూష, భగవాన్‌రెడ్డి, మధురిమ, సంతోష్‌కుమార్, ఆశ్రమ నిర్వాహకులు ప్రొఫేసర్ పద్మ, బండ సదానందం, కోడం కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన భవనాలతో మారనున్న రూపు రేఖలు

మొదటి పేజీ తరువాయి



ఈ నేపథ్యంలో కోలేటి దామోదర్ గుప్తా ప్రతిష్టాత్మకంగా తీసుకొని రామగుండం ప్రాంతంలో 8.5 కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా రెండు పోలీస్ స్టేషన్లు, ఒక పోలీస్ గెస్ట్‌హౌస్ నిర్మించారు. ఇందులో 3.5 కోట్ల రూపాయల వ్యయంతో గోదావరిఖని పట్టణంలో వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను నిర్మించారు. అయితే ఈ నిధులు సింగరేణి కాలరీస్ సంస్థ వారిచే మంజూరు చేయడం గమనార్హం. మరో 3.5 కోట్ల రూపాయల వ్యయంతో గోదావరిఖని పట్టణంలోని పాత డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో పోలీస్ అతిథి గృహాన్ని నిర్మించటం, ఈ గెస్ట్‌హౌస్ నిర్మాణం కోసం ఎన్టీపీసీ రామగుండం వారి సిఎస్ఆర్ నిధులు మంజూరు చేయించి పూర్తి ఎన్టీపీసీ వారిచే ఫండింగ్ చేయడానికి కోలేటి దామోదర్ ప్రయత్నం చేసి పూర్తిగా సఫలం అయ్యారు. అయితే పోలీస్ స్టేషన్‌లను పూర్తిగా ఆధునికంగా నిర్మించిన ఘనత కూడా దామోదర్‌కే దక్కుతుంది. ఇందులో పూర్తి స్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పూర్తి స్థాయిలో సహకారం అందించారని కెసిఆర్ తన ప్రతిపాదనలు పరిగణలోకి తీసుకొని ఎన్టీపీసీ యాజమాన్యంతో వారితో మాట్లాడారని, తాను మాత్రం అధికారులతో సంప్రదించి ఎప్పటికప్పుడు అధికారులను కలవడం వల్ల సిఎస్ఆర్ నిధులు మంజూరు చేయబడ్డాయని దామోదర్ తెలిపారు. అలాగే గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ నిర్మాణం కోసం కూడా సింగరేణి సంస్థ యాజమాన్యం వారిచే రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మాట్లాడారని, ఈ రెండు భవనాల నిర్మాణం కూడా రెండు సంస్థలు ఆర్థికంగా సహకరించారని ఈ సందర్భంగా కోలేటి దామోదర్ గుప్తా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమ హౌసింగ్ కార్పొరేషన్ నిధుల నుంచి 1.5 కోట్ల రూపాయలు మాత్రమే వెచ్చించి అంతర్గాం పోలీస్ స్టేషన్‌ను నిర్మించినట్లు ఆయన తెలిపారు.





## ఆడపిల్లల నైపుణ్యం, సాధికారతను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఆడ పిల్లల నైపుణ్యం, సాధికారతను పెంపొందించేందుకు తమ వంతుగా ప్రతీ ఒక్కరూ మద్దతు ఇవ్వాలని జిల్లా అధికారులకు, ప్రజలకు కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఈ నెల 11న నిర్వహించే అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా మహిళా, శిశు, వికలాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మిషన్ వాత్సల్య పథకం సంతకాల సేకరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్లు వి.లక్ష్మీనారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి పాల్గొని తమవంతు పూర్తి మద్దతు తెలుపుతూ సంతకాలు చేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సంతకాల సేకరణలో జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, ఇతర జిల్లా అధికారులు తదితరులున్నారు.

# ప్రజావాణిలో వచ్చిన సమస్యలను సత్వర పరిష్కారం చూపాలి

**- ప్రజావాణికి 26 ధరఖాస్తులు - జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి అధికారులను ఆదేశించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో స్థానిక ఐఎంఏ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 26 మంది ప్రజల సమస్యలకు సంబంధించిన ధరఖాస్తులను అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, అరుణశ్రీ తో కలిసి జిల్లా కలెక్టర్ జి.రవి స్వీకరించారు. ప్రజల నుండి అందిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబందిత శాఖలకు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. అనంతరం బాలల పరిరక్షణ కమిటీ పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అదనపు కలెక్టర్లు వి.లక్ష్మీనారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ ప్రజావాణిలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, సంబంధిత సెక్షన్ అధికారులు తదితరులున్నారు.



## జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**- మంత్రి గంగుల కమలాకర్**



**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:** జర్నలిస్టు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. సోమవారం కొత్తపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో జర్నలిస్ట్ ఇండ్ల స్థలాలకు మంత్రి గంగుల కమలాకర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... దేశంలో ఎక్కడ లేని విధంగా జర్నలిస్టుల పక్షాన నిలుస్తున్న సిఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ సునీల్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్, ఆర్‌డివో ఆనంద్ కుమార్, తహశీల్దార్ చిల్లా శ్రీనివాస్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## నేడు ఖనికి వస్తున్న రాష్ట్ర మంత్రులు

**- నూతన పోలీసు భవనాల ప్రారంభం**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమ్మద్ అలీ, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంగళవారం గోదావరిఖని పట్టణానికి వస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రులు గోదావరిఖని పట్టణంలో నూతనంగా నిర్మించిన గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, పోలీస్ గెస్ట్‌హౌస్, అంతర్గాంలో నిర్మించిన పోలీస్ స్టేషన్‌లను మంత్రులు ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో మంత్రులతోపాటు పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేతకాని, రాష్ట్ర పోలీస్ డిజిపి ఎం.మహేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, రామగుండం సిపి ఎస్.చంద్రశేఖర్‌తోపాటు పలువురు పోలీసు అధికారులు, తెరాసా నాయకులు పాల్గొంటారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసద్**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటిని సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, ఖీమ్యానాయక్ 47 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణి సమస్యలపై సంబందిత శాఖల అధికారులు అర్జీలను క్షుణంగా పరిశీలించి, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలన్నారు. పెండింగ్ దరఖాస్తులను అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణిలో భూ సమస్యల పరిష్కారం వచ్చే ఫిర్యాదులు, వినతులపై రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి పరిష్కారం చూపాలన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం నేరుగా ధరణి వచ్చే దరఖాస్తులను పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పరిష్కరించాలన్నారు. ఈ కార్యాక్రమంలో ఇంచార్జి రెవెన్యూ అధికారి శ్రీనివాస్ రావు, వేములవాడ ఆర్‌డివో పవన్‌కుమార్, జిల్లా అధికారులు, పర్యవేక్షకులు పాల్గొన్నారు.

